VISALAANDHRA VIJAYAWADA, PHONE : NO 376

విశాలాంధ్ర

పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A-193

సంపుటి 8] విజయవాడ * 17 ఫిబ్రవరి 1960 * బుధవారం [సంచిక 307

రంగూన్‌లో కృశ్చేవ్

రంగూన్, ఫిబ్రవరి 16

ప్రధాని కృశ్చేవ్ కలకత్తానుంచి బయలుదేరి నేడు రంగూన్ చేరుకున్నారు బర్మా ప్రభుత్వ అతిథిగా వారు రెండురోజులుండి, ఇక్కడనుండి ఇండోనీషియా వెళ్తారు

కావలెను

మాకు ఒక రిప్రజెంటేటివ్ కావాలి వగలకు సంబంధించిన వివరములు చెప్పగలిగి ప్రతివారినీ తలుసుకోగల సమర్థత కలిగిన వ్యక్తి పురుషుడైనచో స్త్రీ అయినా సరే కావలెను

వివరములకు :

శేఖర్సు జ్యాయలరీ,

ప్రొ॥ సాతవల్లి సోమశేఖర్ మెయిన్‌బజార్ ఏలూరు ప॥గో॥జిల్లా

కేంద్ర ఉద్యోగుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వ నిరాకరణ

ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించుకొంటూ పార్లమెంటు చర్చలో ఆర్థికమంత్రి ప్రసంగం

శనివారం పనిరోజుగా మార్చడం సమంజసమేనని సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫారసులు, ఉద్యోగుల కోర్కెలు, వారికి ఇంకా హెచ్చు వేతనాలివ్వడానికి దేశానికి గల స్తోమతు వగైరా అంశాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన మీదటనే కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిర్ణయాలు చేసిందని సమర్థించుకుంటూ నేడు లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రసంగించారు

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సమర్పించిన నివేదికను, దానిపై కేంద్ర ప్రభుత్వం చెప్పిన నిర్ణయాలను చర్చించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ టి సి ఎన్ మీనన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో శ్రీ దేశాయి జోక్యం కలుగజేసుకొని పై విధంగా చెప్పారు

ఆర్థికమంత్రి శ్రీ దేశాయి ఇంకా ఇలా అన్నారు

"ప్రభుత్వం తన పరిగణనలోకి తీసుకొన్న విషయాలన్నీ పరిశీలించే ఏ నిష్పాక్షిక వ్యక్తికూడా మా ప్రజాపట్ల మేము ఉదారంగా వ్యవహరించలేదని చెప్పలేడు

"కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెరిగినందు వేతనే కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ రంగంలోని కంపెనీలు, కార్పొరేషన్లలో పని చేసేవారి వేతనాలు కూడ పెరగాలని చెప్పే వాదనలో పసలేదు

"ఈరంగంలోని, కార్పొరేషన్లలో పనిచేసేవారు కేంద్ర ప్రభుత్వోద్యోగులంకారు ఇవి వీరి వేతనాలు పెంచవలసిందీ, లేనిదీ నిర్ణయించేది ఆయా కంపెనీల, కార్పొరేషన్ల యాజమాన్యమే

"పోతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాలలోకనబడే భేదాన్ని పాటించేవ్వడు ఒకవాస్తవ దృష్టితో చూడాలి ఈవిభేదం చాలాకాలంనుండి వుంటోంది మన కంటే సంపన్నతంతమైన అమెరికా, కెనడాదేశాల్లోకూడా యీభేదముంది అయితే సాధ్యయినంతవరకు యీ భేదాన్ని తొలగించాలనేదే ప్రభుత్వోద్దేశమయినప్పటికీ దానిని అంతత్వరగా చేయలేము

"ఆయారాష్ట్రాల పరిస్థితులు అభివృద్ధి అయినకొలదీ అక్కడి ఉద్యోగుల పరిస్థితులుకూడ మెరుగు అవుతాయనే నా విశ్వాసం

"ఇంకొకవిషయం 15 వ లేఖరు కాన్పరెన్సుచేసిన సిఫారసులకు యీ వేతన నిర్ణాయకసంఘం విస్మరించిందనీ, కనీసవేతనం కలుగజేయడానికి అంగీకరించిన ప్రభుత్వం దానిని నిరాకరించిందనీ వాదిస్తున్నారు

"ఈ సందర్భంలో కనీస వేతనం ఎంతో తేల్చడానికి డా॥ అయ్యాయిడ్ సూత్రాన్ని గమనించాలని కోరుతున్నాను ఆహార పదార్థాలలో కనీసం 2,700 కేలరీలు వుండాలని సిఫారసుచేస్తూనే, ఇంకా యీదేశంలో దొరకని అనేక అంశాలను ఆయన చేర్చారు అయితే ఇంకొక నిపుణుడు 2,800 కేలరీల ఆహారాన్నే సూచించాడుగాని తాను మాత్రం అనేక సంకల్పనాలుగా 1200 నుంచి 1400 కేలరీలతోనే దివ్యంగా కాలంగడుపుకుపోతున్నట్టు చెల్లడి చేశాడు అందు చేత యీ కేలరీల సిద్ధాంతం మనల్ని తప్పుత్రోవలు తొక్కిస్తుందని గమనించాలి

"కనీస వేతనం రూ 225/- వుండాలనే కోర్కె అంగీకరించ తగినదికాదు కేంద్రప్రభుత్వోద్యోగికి కనీస వేతనం ఎంతవుండాలోనని పరిశీలించేవారంతా మిగతా దేశంలో నున్న 20 కోట్ల జనాభా ఆదాయం ఎంతో కూడ పరిశీలించడం మంచిది

"అధిక సంఖ్యాక ప్రజానీకపు ఆదాయం" వీరి ఆదాయానికంటె చాలా తక్కువ కాబట్టి యీ ప్రభుత్వోద్యోగులు ప్రత్యేక వసతులు పొందే ఉన్నతి తరగతిగా ఎవరూ పరిగణించరనే నా ఉద్దేశం

"అంతేకాదు పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్నంతా వెచ్చించే విధంగా యీ కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెంచాలనడం కూడ సబబుకాదు జాతీయ ఆర్థిక వ్యవస్థను బలిష్టం చేయడానికి ఇతరత్రా పెట్టుబడులు పెట్టవలసిన ఆవశ్యకతను కూడ దేశం దృష్టిలో వుంచుకోవాలి

"కనీస వేతనం రూ 80/- వుండాలని వేతనసంఘం చేసిన సిఫారసు పూర్తిగా సమర్థనీయమైనది మాత్రమే గాక దేశంలో పరిస్థితులలో పోల్చి చూచినప్పుడు అది పూర్తిగా న్యాయమైంది కూడాను

"ఇదేవిధంగా కాంపెన్సెటరీ, ఇండ్ల అద్దెలు వగైరా భత్యాలకోసం పట్టణాలను తిరిగివర్గీకరించాలనే కోర్కె కూడ అవాస్తవికమైనట్టిది దానికి సరైన సమయం 1961 లో జనాభా లెక్కలు సేకరించిన పిమ్మటనే వస్తుంది

"ఇక రాష్ట్ర ఉద్యోగులలో వివిధ తరగతులవారి వేతనాలలో అంతరం మాత్రమే పూర్వం ఐ సి ఎస్ ఉద్యోగికిచ్చిన దానికంటె తక్కువే నేటి ఐ ఎ ఎస్ ఉద్యోగి పొందుతున్నాడు ఇతర ఆఫీసర్ల వేతనాల గ్రేడ్లు అలాగే వుంచడం అనేది ఆయాశాఖల పనులు సమర్థవంతంగా చేయించడంకోసమే జరుగుతోంది

"రిటైరు అయ్యే వయస్సు 55 సంవత్సరాల నుంచి 58 కి పెంచాలని కోరడం కూడ సమంజసం కాదు అలా పెంచినందువల్ల నిరుద్యోగ సమస్య మరింత ఉధృతమవుతోంది మూడు ఏండ్లలోనే దీనివల్ల 30 వేల మంది నష్టపడతారు అయితే ఎవరి సేవ లైనా దేశానికి అవసరమైనపుడు వారికున్న సాంకేతిక స్థాయితోబాటు వారి సామర్థ్యాన్నిబట్టి అధికంగా పెంచవచ్చు

"ఇక సెలవుల విషయం చూస్తే ఇప్పటికే సెలవులు హెచ్చుగావున్నాయని దేశంలో పలువర్గాలనుంచి వ్యాఖ్యలు వస్తున్నాయి చివరి శనివారం మినహాయించి మిగతా శనివారాలను పనిరోజులుగా పరిగణించాలనే నిర్ణయంపై చాలా చాలా వాదోపవాదాలు చెలరేగాయి ఈ మార్పువల్ల పెరిగినదంతా సెలవు 2½ గంటలపనిమాత్రమే అంటే అన్ని ఇతర శనివారాల్లోను కలిపి మొత్తం 9 గంటలు అదనం పనిచేస్తే చివరి శనివారంనాడు 6½ గంటల కలవు దొరుకుతోంది" అని శ్రీ దేశాయి చెప్పారు

ఈ చర్చకు శ్రీ టి సి ఎన్ మీనన్ (కమ్యూనిస్టు- కేరళ) సమాధానమిస్తూ 15 వ భారత లేబరు కాన్ఫరెన్సులో కనీస వేతనం గురించి చేసిన నిర్ణయాలను ప్రభుత్వం నిరాకరించినందుకు విమర్శించారు

ఈ కాన్ఫరెన్సులోనే ఏయే సూత్రాలను అనుసరించి కనీస వేతనాన్ని నిర్ణయించాలో వివరించడం జరిగింది

శ్రీ మొరార్జీదేశాయి జోక్యం కలిగించుకొని ఆ కాన్ఫరెన్సు నిర్ణయాలు సలహాలు మాత్రమేనని చెప్పారు దానికి శ్రీ మీనన్ సమాధానమిస్తూ ఆ కాన్ఫరెన్స జరిపిన ప్రభుత్వానికి ఆ నిర్ణయాలపట్ల బాధ్యత లేకపోతే ఇక యజమానులమీద, పనివారలమీద ఆ బాధ్యత ఏమీ పడదనే నిర్ణయించుకోవలసివుంటుందనీ, దీనిఫలితంగా ఒక తీవ్రపరిస్థితి ఏర్పడి, రెండవ ప్రపంచిక కోరుతున్నట్లు పారిశ్రామిక సంబంధాలలో శాంతి నెలకొనడం దుర్లభమవుతుందని చెప్పారు

జాతీయాదాయాన్ని కనీస వేతనంతో పోటీ పెట్టే సిద్ధాంతాన్ని తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ మీనన్ ఇలా అన్నారు

"ఒకే ఒక నిర్ణీతమైన కరువుభత్యానికి మేము అంగీకరిస్తాం—అయితే, భరలవైనా అదుపులోపెట్టాలి లేదా ప్రధాన జీవితావసర వస్తువులు ఒక నిర్ణీతమైన, సరసమైన ధరలకుదొరుకుతాయని పనివారందరికీ నిర్ధారణంగా చూపాలి" అన్నారు

కేంద్ర వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫారసులమీద ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను పునఃపరిశీలన జేయాలనీ, యీ ఉద్యోగుల యథార్థమైన ఇబ్బందులను తొలగించడానికి పూనుకోవాలనీ కూడా శ్రీ మీనన్ ప్రభుత్వాన్ని కోరారు

సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రంలో ప్రధాని కృశ్చేవ్‌తోపాటు కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ పాటిల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా.

ఆంధ్రశాసనసభబడ్జెట్ సమావేశం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభమైంది. పిఠాపురం శాసనసభ్యుడు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ మృతికి, శృంగవరపుకోట శాసనసభ్యుడు శ్రీ గుజ్జల రామునాయుడు మృతికి సంతాపం వెలిబుచ్చుతూ సభను కొంతసేపు వాయిదా వేశారు.

ఆ తరువాత ఎజెండాలో ఉన్న బిల్లు బిల్లులను చర్చించుటకు తిరిగి సమావేశం జరిగింది. (వి వి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

హైదరాబాద్ చాందా రోడ్డులో 780 మైలు నుండి 970 మైలు వరకు తారు పూయడానికి ఆంధ్ర ప్రభుత్వం 1 లక్ష రూపాయలను మంజూరు చేసింది

పార్టీనుండి కాశేశ్వర రావు రాజీనామా

హైదరాబాదు, ఫిబ్రవరి 15

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ పార్టీ సభ్యత్వానికీ, కృష్ణాజిల్లా పరిషత్తు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు

శాసన సంస్థల అధ్యక్షులు శాసన సభ పార్టీలలో సభ్యులుగా ఉండరాదనీ, ఆ పార్టీల సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలనీ ఇటీవల హైదరాబాదులో జరిగిన వివిధరాష్ట్రాల శాసన సంస్థల అధ్యక్షుల సమావేశం చేసిన తీర్మానం ప్రకారం శ్రీ కాశేశ్వరరావు పై చర్య తీసుకొన్నారు.

భారత - చైనా విభేదాలు తొలగే రోజు

ఎంతో దూరానలేదని కృశ్చేవ్ : కలకత్తానుండి రంగూన్‌కి పయనం

కలకత్తా, ఫిబ్రవరి 16

"రెండు మిత్ర మహారాజ్యాలయిన భారత-చైనాలు తమ మధ్య తలెత్తిన విభేదాలను తొలగించుకొని, పరస్పర సత్సంబంధాలను పునరుద్ధరించుకొనే రోజు ఎంతో దూరాన లేదని ఆశిస్తున్నాన"ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు కలకత్తానుండి రంగూన్‌కు బయలుదేరేముందు విలేఖరులతో చెప్పారు. ఈవేళ ఉదయం పదిగంటలకు కృశ్చేవ్ రంగూన్‌కి బయలుదేరి వెళ్ళారు.

రాత్రి కలకత్తా రాజభవనంలో విశ్రాంతి తీసుకొని కృశ్చేవ్, సపరివారంగా ఈవేళ ఉదయం రంగూన్ బయలు దేరారు

పేలాది ప్రజల విమానాశ్రయానికి వచ్చి జయజయ ధ్వానాలతో కృశ్చేవ్‌కి వీడ్కోలిచ్చారు బెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి బి సి రాయ్, శాసన సభ ప్రతిపక్ష నాయకుడూ, కమ్యూనిస్టుపార్టీ ముఖ్యుడూ అయిన జ్యోతిబాసు మొదలయిన ప్రముఖులు సోవియట్ నాయకులకు వీడ్కోలిచ్చారు

జ్యోతిబాసుని పరిచయం చేసినప్పుడు "మీకు కూడా కమ్యూనిస్టు అన్నారే" అని కృశ్చేవ్ అనేసరికి, చుట్టూవున్నవారు పెద్దగా నవ్వారు

పరిచయాలకు ముందు కృశ్చేవ్ సైనికవందనం స్వీకరించారు

విమానంలోకి వెళ్ళేముందు చేతులు జోడించి నమస్తే చెప్పి సెలవుతీసుకొన్నారు

విలేఖరులతో గోష్ఠి

బయలుదేరేముందు పత్రికావిలేకరులతో మాట్లాడుతున్నప్పుడు భారత-చైనా తగాదా ప్రసక్తివచ్చింది

చైనా ప్రధాని చౌ ఎన్ లైకి భారత ప్రధాని నెహ్రూ ఇప్పుడు పంపిన లేఖను చూచినమీదట పరిస్థితి మీకు మరింత ఆశాజనకంగా కనబడుతూందా అని ఒక విలేఖరి అడిగారు

"రెండు మిత్ర మహారాజ్యాలయిన భారత - చైనాలు తమ మధ్య తలెత్తిన విభేదాలను తొలగించుకొని, పరస్పర సత్సంబంధాలను పునరుద్ధరించుకోగల రోజు ఎంతో దూరాన లేదనే ఆశిస్తున్నాన"ని కృశ్చేవ్ జవాబు చెప్పారు

మరొక ప్రశ్నకోసం ఎదురుచూడకనే, "ప్రపంచశాంతి పరిరక్షణ విషయంలో ప్రధాని నెహ్రూ నిర్వహించిన ఉదాత్తమైన పాత్రనుగురించి నేను నొక్కివక్కాణించ వలసివచ్చిన"ని కృశ్చేవ్ అన్నారు

భారతదేశంలో రెండోసారి తాను జరిపిన పర్యటనానుభవాలను గురించి చెప్పవలసిందిగా విలేఖరు అడిగారు

"ఈపర్యటన నాకు చాల సంతృప్తి కలిగించింది మొదటిసారి పర్యటన చేసినప్పటికీ ఇప్పటికీ, భారతదేశంలో చాల మార్పులు కనిపించాయి దేశం అప్పటికన్నా విశ్వర్యవంత మయింది అనేక ఫ్యాక్టరీలనూ, పరిశ్రమలనూ నిర్మించుకుంది

"నేను మొదటిసారి వచ్చినప్పటి నుండ భారతదేశంతో మా సోవియట్ సంబంధాలు నానాటికీ బలపడుతూ వచ్చాయి ఉభయ దేశాల మైత్రి మునుపటికన్నా దృఢతరమయింది ప్రపంచ శాంతిపక్షంగా భారతవాణి అప్పటికన్నా ఇప్పుడు మరింత విస్పష్టంగా వినబడుతూంది," అని కృశ్చేవ్ జవాబుచెప్పారు

ప్రపంచశాంతి పరిరక్షణకై భారత-సోవియట్ పరస్పర సత్సంబంధాలు నానాటికీ అభివృద్ధి చెందుతూ రాగలవని ఆశిస్తున్నానని అంటున అన్నారు

భారత ప్రజలకూ, తన శాంతోపన్యాసకు హృదయ పూర్వక స్వాగతమిచ్చిన కలకత్తా ప్రజలకూ, తన శుభాకాంక్షలను కృశ్చేవ్ అందజేశారు

పత్రికల వారికికూడా ధన్యవాదాలర్పించి, "మీరు నివాసించే రాష్ట్రాలని ఆశిస్తున్నాను ప్రపంచశాంతిని అవిభంగా నేకాపాడగలర"ని కృశ్చేవ్ అన్నారు

టాస్ వార్తాసంస్థ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 15

చైనాప్రధానికి భారత ప్రధాని పంపిన ఆహ్వానం గురించి ఎటువంటి వ్యాఖ్యానాలు లేకుండా నేడు టాస్ వార్తాసంస్థ ప్రచురించింది

ఫిబ్రవరి 12 న లేఖ అందింపు

పెకింగ్, ఫిబ్రవరి 15

చైనా ప్రధానికి భారత ప్రధాని పంపిన లేఖను ఫిబ్రవరి 12 వ తేదీన భారతరాయబారి శ్రీ జి పార్థసారథి చైనాప్రభుత్వానికి స్వయంగా అందజేశారు

భారత ప్రధాని లేఖపై చైనా అభిప్రాయాలు ఏమిటో ఇంకా లభ్యంకాలేదు

భారతరాయబారి శ్రీ పార్థసారథి ఏడువారాలు భారతదేశంలో ఉండి సమీప్రదు సమస్యలపై చర్చించి వచ్చారు

చైనాప్రధాని చౌ-ఎన్-లై ప్రస్తుతం పెకింగ్‌లోలేరు అందుచేత భారతరాయబారి శ్రీ నెహ్రూ లేఖను సరాసరి చౌ-ఎన్-లైకి అందజేయలేదు చైనావర్గాలవారు ఏమనుకుంటున్నారో చెప్పడానికి ఇక్కడ భారతీయ వర్గాలవారు నిరాకరించారు

ఫిన్లండ్ ప్రధాని హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

చైనా ప్రధానికి శ్రీ నెహ్రూ ఆహ్వానం పంపించడం హర్షించదగిన విషయమనిఇక్కడఉన్న ఫిన్లండ్ ప్రధాని సుకసేలైనెన్ వ్యాఖ్యానించారు పార్లమెంటు ఉభయసభల సమావేశాలను చూసిన అనంతరం పత్రికా విలేఖరులతో ఫిన్లండ్ ప్రధాని పైవిధంగా అన్నారు ఇటువంటి సమావేశం ఉభయదేశాలమధ్య ఏర్పడిన సమీప్రదు సమస్యను పరిష్కరించుకోడానికి తోడ్పడుతుం దని అన్నారు

శ్రీ నెహ్రూ వైఖరిలో మార్పు

చైనా ప్రధానికి పంపిన లేఖపై ఢిల్లీవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ప్రాథమిక విషయాలపై ఏకాభిప్రాయం లేనప్పుడు సంప్రదింపులు లాభంలేదని లోగడ నిమ్మర్వగా చెప్పిన శ్రీ నెహ్రూ నేడు చైనాప్రధానిని కొన్ని మరతులపై కలుసుకుంటానని ఆహ్వానించడం చూస్తే ఆయన వైఖరిలో కొంత మార్పు వచ్చినట్లు ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా-భారత సరిహద్దు సమస్యను ఉభయ దేశాలమధ్య సంబంధాలకు గురించిన సమస్యను వేర్వేరుగా చూడవలసి ఉంటుందని ఇక్కడ పరిశీలకులు అంటున్నారు సరిహద్దు సమస్యకు సంబంధించినంతవరకు ఇదివరకే ఎన్నో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయనీ, ఇప్పుడు చైనా వైఖరిలో అదనంగా వచ్చిన మార్పు ఏమీలేదనీ భారత ప్రభుత్వం ఇదివరకుపలికే భావించుతున్నదనీ పరిశీలకులు అంటున్నారు అయితే చైనాపంపిన తుదిలేఖకు సమాధానం యివ్వడం అవసరమని భారత ప్రభుత్వం భావించిందని వీరివ్యాఖ్య

ఇక ఉభయప్రధానుల సమావేశం గురించి ఈ సూచనను చైనాప్రధాని ఇంతకుముందు వ్రాసినమూడు ఉత్తరాల్లోనూ తెలియజేశారు సత్ఫలితాలకు దారితీస్తే ఈ విశాలప్రపంచంలో ఎవరితోనైనాసరే సంభాషణలు జరుపుకోవాలని శ్రీ నెహ్రూ ఇదివరకే చెబుతూ వచ్చారనీ,అందుచేతసంభాషణల ప్రతిపాదనలను ఆయన ఎప్పుడూ తోసివేయలేదనీ ఈ పరిశీలకులు అంటున్నారు అయితే ప్రాథమిక విషయాలపై ఏకాభిప్రాయం లేనప్పుడుకలుసుకొనిప్రయోజనంలేదని లోగడ నిరాకరించిన శ్రీ నెహ్రూ ఇప్పుడు కొన్ని మరతులపై ఢిల్లీలో శ్రీ చౌ ఎన్ లైని కలుసుకొంటానని సూచించడాన్ని బట్టి శ్రీ నెహ్రూ పూర్వం తీసుకొన్న వైఖరిలో కొంత మార్పు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు

లడక్, నేఫా ప్రాంతాలలో చైనా దురాక్రమణను ఉపసంహరించ నంతవరకు చైనాతో సంభాషణలు లేవని లోగడ భారత ప్రభుత్వం అంది కాని యిప్పుడు ఆ మరతును వదలిపెట్టి సంభాషణలకు సంసిద్ధతి చూపెడుతున్నది అయితే అదే సమయంలో ఉభయ దేశాలమధ్యసరిహద్దు ఎప్పుడూ నిర్ణయం కాలేదన్న చైనా వాదనను తాము అంగీకరించడంలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది

కృశ్చేవ్‌కు కలకత్తాలో ఐదు లక్షలమంది స్వాగతం

కలకత్తా, ఫిబ్రవరి 15

సుమారు అయిదు లక్షల మంది కలకత్తా వాసులు నేడు సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు ఎంతో ఆప్యాయతతో ఘన స్వాగతమిచ్చారు

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికోతో సహా కృశ్చేవ్ ఖిలాయ్ నుండి ప్రత్యేక ఇల్యూషిన్ విమానంలో సాయంత్రం 6-10 గంటలకు దమ్ దమ్ విమానాశ్రయం చేరుకున్నారు

పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయ్, ఇతర మంత్రులూ, కలకత్తామేయరు, ప్రధాన న్యాయమూర్తి మొదలైన ప్రముఖులు విమానాశ్రయంలోవారికి స్వాగతమిచ్చారు

బెంగాల్ శాసనసభ కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడయిన శ్రీ జ్యోతిబసు ముఖర్జీనీ, కలకత్తాలోని విదేశీ దౌత్య ప్రతినిధులనూ, ముఖ్య ప్రభుత్వోద్యోగులనూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్‌కి పరిచయం చేశారు

కలకత్తాలోని రష్యన్ కాలనీలు, తమ పిల్లలతోసహా విమానాశ్రయానికి వచ్చి తమ నాయకునికి స్వాగతమిచ్చారు. వారు నిల్చొనివున్నచోటికి కృశ్చేవ్ వెళ్తూంటే అక్కడి బాలబాలికలు పరుగున ఎదురు వచ్చి కృశ్చేవ్‌కి పూలగుత్తులు అందించారు అంటితో ఆయనను వదిలిపెట్టక, ఆయనచుట్టూ మూగి, పూలరేకులు చల్లారు కృశ్చేవ్ వారిలో చేతికందిన వారిని గుండెలకు హత్తుకొని, ఆయురారోగ్యాలతో కళ్లెండి అని ఆశీర్వదించారు

విమానాశ్రయంలో స్వాగత కార్యక్రమాలు పూర్తి అవడంతో గవర్నరు పద్మజానాయుడు, కృశ్చేవ్, ముఖ్యమంత్రి బి సి రాయ్ ఒక కారులోనూ, తర్కోవారు మరికొన్ని కారుల్లోనూ బయలుదేరి, ఎనిమిది మైళ్ళ దూరంలో ఉన్న రాజభవనానికి తరలి వెళ్ళారు

దారిపొడుగునా అఖండ స్వాగతం

ఆ ఎనిమిది మైళ్ళ బాటనూ ముచ్చటయిన తోరణాలతోనూ, విద్యుద్దీపాలతోనూ అలంకరించారు

విమానాశ్రయంలోనూ, అక్కడ నుండి రాజభవనానికి పోయే ఎనిమిదిమైళ్ళ దారిపొడుగునా, సుమారు అయిదులక్షల మంది ప్రజలు సోవియట్ నాయకునికి ఆప్యాయతతో అఖండ స్వాగత మిచ్చారు

రోడ్డుకిరువైపులా స్త్రీ పురుషులతో పాటు ఎందరో బాలబాలికలు సోవియట్ - భారత పతాకాలను చేబూని, "హిందీ రూసీ భాయ్‌భాయ్" అనే నినాదాలతో స్వాగతమిచ్చారు

రోడ్డు కిరువైపుల ఉన్న భవనాల పైఅంతస్థులన్నీ మహిళాజనంతో నిండి పోయాయి కరతాళాలతోనూ, హర్షధ్వానాలతోనూ వారూ కృశ్చేవ్‌కి స్వాగతం పలికారు

కృశ్చేవ్ సంతోషంతో నవ్వుతూ, మధ్యమధ్య నమస్తేఅనిచేబుతూ ప్రత్యభివాదం చేశారు

కృశ్చేవ్, తన పరివారంతో ఈవేళ రాత్రి కలకత్తాలోగడిపి, రేపు రంగూన్ బయలుదేరతారు

తిరుగు ప్రయాణంలో కూడా కృశ్చేవ్ - నెహ్రూ సంభాషణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తన ఆగ్నేయాసియా పర్యటనను పూర్తి చేసుకొని సోవియట్‌కి తిరిగి వెళ్ళేటప్పుడు మార్చి మొదటివేదీని కలకత్తా మీదుగానే ప్రయాణం చేయవచ్చునని, అప్పుడాయన కలకత్తాలో కొద్ది గంటలు ఆగవచ్చునని ఢిల్లీలో తెలియవచ్చింది అప్పుడు ప్రధాని నెహ్రూ కలకత్తావెళ్ళి వారిని కలుసుకొని సంభాషణలు జరపవచ్చునని కూడా తెలుస్తూంది

నెహ్రూ ఆహ్వానాన్ని చైనా ప్రధాని అంగీకరించవచ్చు

పెకింగ్, ఫిబ్రవరి 15

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ భారతదేశం వచ్చి వెళ్ళిన పిమ్మట, చైనా-బర్మా సరిహద్దు ఒడంబడికి జరిగిన పిమ్మట సద్భావ సూచకంగా చౌ-ఎన్-లై భారత ప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించ వచ్చునని తూర్పు యూరప్ దేశాల దౌత్య ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్టు పిటిఐ విలేఖరి తెలియజేస్తున్నారు

వికారి సంవత్సర మాఘ
బహుళ పంచమి రా 8-35
చిత్త రా 12-1

విశాలాంధ్ర

బుధవారం 17-2-1960

విపరీత బుద్ధి

తప్పెవరిదో విచక్షణలేదు ఘర్షణకు పూనుకున్న వారెవరో విచారణలేదు ఎవరు ఎందుకు దుండగం చేశారో, అందుకు గురియై గాయపడ్డ వారెవరో అంతకంటే ఆరాలేదు కాంగ్రెస్ ముసుగుతో పుంటే చాలు, గూండాలయినా సరే, ఫ్యూడల్ పెత్తందారులయినా సరే అన్ని అత్యాచారాలకూ లైసెన్సు కమ్యూనిస్టులూ, వారికి ఓటిచ్చిన సామాన్య ప్రజలూ ఎన్ని దౌర్జన్యాలకూ, దాడులకూ గురి అవుతున్నా సరే, అరదండలు కూడా వారికే వారిపైనే దొంగకేసులు ఇదీ నేడు నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో జరుగుతున్న పరిపాలన! 'కాదు' దుష్పరిపాలన.

నల్గొండ, ఖమ్మం జిల్లాలు కమ్యూనిస్టులకు బలమయిన కేంద్రాలు. నల్గొండ జిల్లాలో 1957 శాసనసభా ఎన్నికల్లో కమ్యూనిస్టులకు ఎక్కువ స్థానాలు వచ్చాయి. నిరుడు జరిగిన పంచాయతీ ఎన్నికలలోనూ అట్టి విజయమే కలిగింది. చివరకు ఆ జిల్లాతో సంబంధంలేని పార్లమెంటు సభ్యులను అక్కడికి దిగుమతి చేస్తేగాని, జిల్లా పరిషత్తులో కాంగ్రెసు గెలవలేకపోయింది. అలాగే ఖమ్మం జిల్లా పంచాయతీ ఎన్నికలలోకూడా కాంగ్రెస్ ఎక్కువగా పరాజయాలు పొందింది పరోక్ష ఎన్నికలతో ఏర్పడిన జిల్లా పరిషత్తును సైతం బాటాబాటి బలంతోనే స్వాధీనం చేసుకోగలిగింది

కాంగ్రెసు పార్టీని పటిష్ఠం చేయాలనే పేరిట మంత్రులుగా వున్నవారు లోగడ తలారెండు జిల్లాలబాధ్యతావంచుకున్నారు ప్రభుత్వ యంత్రాంగాన్ని పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునేందుకు వారీ విధంగా పూనుకున్నారు నల్గొండ, ఖమ్మం జిల్లాలలో కేంద్రీకరించి, కమ్యూనిస్టులను దెబ్బతీయాలనే బాధ్యత మంత్రి సంజీవయ్యగారు పుచ్చుకున్నారు. అనేక సందర్భాల్లో ఆ జిల్లాలకుపోయి దౌర్జన్యాలను పురికొల్పారు.

నల్గొండ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లోగాని, కేరళ ప్రచార సందర్భంలోగాని కమ్యూనిస్టులు బహిరంగసభలు పెట్టకుండా అనేక ఆంక్షలు విధించబడ్డాయి. గ్రామంలో పెట్టుకునే సభకు గూడా ముందు పోలీసు ఉద్యోగి అనుమతి కావాలి మీటింగు పెడితే తగాదా వస్తుందని ఆకాశరామన్న ఉత్తరం వస్తే చాలు అసలు అనుమతే దొరకదు

ఈజిల్లాలోని పోలీసులు సైతం కాంగ్రెసు వారితో కుమ్మకుకాగా, వారిని వెంట వేసుకొని గూండాలు అనేక దాడులు చేశారు ఇందుకు శాసనసభ్యుల ఇళ్లు, పంచాయతీ ఆఫీసులు సైతం గురియైనాయి ఒక సబ్ యిన్స్పెక్టరు కాంగ్రెసు పక్షంవహించి, సూర్యాపేటలోని కమ్యూనిస్టు శాసన సభ్యుని యింటిపై దాడి చేశాడు కాంగ్రెసు "శాంతిసేన ఒకటి హుజూర్ నగర్" కమ్యూనిస్టు శాసన సభ్యుని యింటిపై దాడిచేసి, ఆయన భార్యను కొట్టారు రంగాపురంలో యీ "శాంతి సేన" పోలీసుల సమక్షంలోనే ప్రజలను కొట్టి, ఇళ్ళలో సామగ్రంతా ధ్వంసం చేసింది ఈ అఘాయిత్యాలు చాలక, దాదాపు ఆజిల్లాలో 350 మంది కమ్యూనిస్టులపైన కేసులు బనాయించారు

ఖమ్మంజిల్లాలో కాంగ్రెసు నాయకుడు శ్రీ జలగం వెంగళరావు జిల్లా పరిషత్తుకు అధ్యక్షుడుగా ఎన్నికయినది లగాయతూ ఒకదండును వెంటవేసుకొని జైత్రయాత్రలు సాగిస్తున్నారు ప్రతి వూరా దౌర్జన్యాలను రెచ్చగొట్టడం, కమ్యూనిస్టులను నానాతిట్లూ తిట్టడం, అంతులేని అసభ్య ప్రసంగాలు చేయడం వారి నిత్యకార్యక్రమమయింది అనేక గ్రామాల్లో ముఖ్యంగా పంచాయతీఎన్నికల్లో కాంగ్రెసు ఓడిపోయినచోట్ల యీ దౌర్జన్యాలు విపరీతంగా కొనసాగుతున్నట్లు వార్తలువస్తున్నాయి తుపాకులు చేబూని నాయికలగూడెం పంచాయతీ సభ్యులచేత రాజీనామా పత్రాలపై గూండాలు సంతకాలు చేయించుకు పోయారు పంచాయతీ ఆఫీసు రికార్డు ఎత్తుకుపోయారు

లైపాడు పంచాయతీ ఆఫీసు సైతం ఇందుకు గురైంది కాంగ్రెసువాదులదౌర్జన్యంవలన తీవ్రంగా గాయపడిన ముగ్గురు వల్లెపాడుకమ్యూనిస్టుఅభిమానులను పోలీసులే ఖమ్మం ఆస్పత్రిలో చేర్చారు కేరళ-విజయోత్సవంపేరిట పెదమండవలో వూరేగింపుజరిపిన కాంగ్రెస్ వాదులు హరిజనులపై బడి కొట్టారు దౌర్జన్యాలు, దొంగతుపాకులు ప్రయోగించిన వారిపై ఏ కేసూ లేకపోగా అందుకు గురైన వారిపైనే ఖమ్మంజిల్లాలో కూడా కేసులు నడుస్తున్నాయి

ఈరెండు జిల్లాల్లో కాంగ్రెస్ పేరిట సాగుతున్న యీదౌర్జన్యకాండను అదుపులో పెట్టమని కమ్యూనిస్టు నాయకులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు గతంలో ప్రభుత్వ దృష్టికి తెచ్చి విజ్ఞప్తులు చేశారు.

ఆ విజ్ఞప్తులను ఖాతరు చేయకపోగా ప్రస్తుతం ముఖ్యమంత్రిగా వున్న సంజీవయ్యగారు కమ్యూనిస్టులపై అభూత ఆరోపణలుచేసి, బాధ్యతను విస్మరించి "కమ్యూనిస్టులను విరగదన్నండి" అని బహిరంగంగా ఉపన్యసించడం చాలా విపరీతంగానూ, దారుణంగానూ వుంది.

నిజానికి బోనకల్లు మండల కాంగ్రెసు మహాసభలో శ్రీ సంజీవయ్య చేసిన ప్రసంగం శిక్షార్హం దౌర్జన్యాన్ని ప్రేరేపించినందుకు న్యాయమైన యే పరిపాలనలోనైనా ఆ ప్రత్యక్ష దౌర్జన్యపూరిత ప్రసంగంచేసిన వారిని దండించకమానరు కాని దురదృష్టవశాత్తు 'కంచెయే చేను మేసినట్లు' ఆ ప్రసంగం చేసిన వ్యక్తే నేడు మనకు ముఖ్యమంత్రిగా వున్నారు.

గతంలోలాగ శ్రీ సంజీవయ్య మామూలు మంత్రి కాదు, ముఖ్యమంత్రి కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు, ప్రజలందరికీ సంజాయిషీ చెప్పవలసిన ప్రభుత్వ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు ముఖ్యమంత్రే యింత తీసుకోవాలనివిజ్ఞప్తిచేస్తున్నాం

"మంచిని బలపరుస్తూ చెడును ప్రతిఘటించుతాం"

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం గురించి శ్రీ నంబూద్రిపాద్ స్పష్టీకరణ

పాలఘాట్, ఫిబ్రవరి 16

భవిష్యత్తులో కేరళ మంత్రివర్గం చేసే అభివృద్ధికర శాసనాలన్నిటినీ కమ్యూనిస్టుపార్టీ హృదయ పూర్వకంగా బలపరుస్తుందనీ, తాము చెడ్డవని భావించినవాటిని పూర్తిగా వ్యతిరేకించుతుందనీ, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ కమ్యూనిస్టు శాసనసభ్యుల గౌరవార్థం జరిగిన విందులో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

శ్రీ నంబూద్రిపాద్ ఇంకా ఇలా అన్నారు

"ప్రతిపక్షంయొక్క హక్కులను, అధికారాలను ప్రభుత్వం గుర్తించడంలో విఫలమయితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి

"ఎన్నికలయిపోయి 15 రోజులయినా, మెజారిటీ సంపాదించిన త్రిపక్షకూటమి ఇంకా మంత్రివర్గాన్ని ఏర్పరచలేకపోయింది రాష్ట్రపతి పాలన ఇంకా కొనసాగించడం సిగ్గుచేటు ముస్లిమ్‌లీగ్ నాయకులు, నాయర్ సేవాసమితి నాయకుడు మన్నాత్ పద్మనాభన్ విద్వేషం రేకెత్తించుతున్నారు దేశంలో కమ్యూనిస్టులను తుడిచిపెట్టడం సాధ్యంకాదు కాంగ్రెస్, లీగ్, ప్రజాసోషలిస్టుపార్టీల కార్యకర్తలకు వలెనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు కూడా సమానమైన హక్కులుండాలి స్వాతంత్ర్యం అందరికీ సమానమే"

హరిజనులపై దౌర్జన్యాలు

కేరళ గవర్నర్‌కు శ్రీ ఎ. కె. గోపాలన్ విజ్ఞప్తి

తిరువనంతపురం, ఫిబ్రవరి 15

లోక్‌సభలో కమ్యూనిస్టు గ్రూప్ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ కేరళ గవర్నర్‌కు మధ్య తిరువాంకూరు జిల్లాలో కమ్యూనిస్టులపై సాగుతున్న దౌర్జన్యకాండగురించి ఒక మెమొరాండంలో తెలియజేశారు "అక్కడ పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదం" వుందని తెలియజేశారు

శ్రీ గోపాలన్ జాల్లుగోణాలు ఈ ప్రాంతంలో పర్యటించి వచ్చారు శ్రీ గోపాలన్ మెమొరాండంలో ఇంకా ఇలా తెలియజేశారు

"హరిజనులైన వ్యవసాయకూలీలపై దౌర్జన్యాలు సాగుతున్నందున వారు పారిపోవలసివచ్చింది వారికి పని ఇవ్వకుండా బహిష్కరించుతున్నారు వారి ఇండ్లు కూలుస్తామని చేస్తున్నారు వారిని దెబ్బలు కొడుతున్నారు గతంలో 28 నెలలుగా అదుపులో ఉంచబడిన పోలీసులు ఇపుడు స్వార్థపర వర్గాలతరఫున నిలిచి మామూలు ప్రజలను కొడుతున్నారు

"ఈ పరిస్థితి తక్షణం తొలగించాలి రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పవలసిన బాధ్యత ఇపుడు కేంద్రంపైనా, మున్ముందు ఏర్పడే మంత్రివర్గంపైనా వుంది దానిని మొదటి కర్తవ్యంగా వారు భావించాలి

"మామూలు పరిస్థితులుఏర్పడేందుకు హరిజనులకు, బీద జనులకు భద్రత కలిగేటట్లు మీరు చూస్తారని నమ్ముతున్నాను"

ఈ మెమొరాండంలోని విషయాలపై విచారణ జరుపుతామని కేరళ గవర్నర్ వాగ్దానం చేశారు

మాల్దీవుల్లో బ్రిటిన్ విమాన స్థావరం

మాలేమాల్ దీవులు, ఫిబ్రవరి 14

మాల్ దీవుల్లోని గాన్ దీవిపై బ్రిటిన్ విమాన స్థావరం స్థాపించేటట్లూ మాల్ దీవుల ప్రభుత్వానికి బ్రిటన్ ఆర్థిక సహాయం చేసేటట్లూ ఉభయుల మధ్య ఒక ఒడంబడిక తుదిరింది ఈ ఒడంబడికపై నేడు సంతకాలు జరిగాయి

అరాచక ప్రబోధానికి దిగజారడం గర్హించదగినదే కాక, అత్యంత విషాదకరంకూడ. ఈ ఘోరణిని అరికట్టకపోతే రాష్ట్రపరిపాలన, రాజకీయ వాతావరణం పూర్తిగా కలుషిత మవుతుంది ప్రజలు, ప్రజాస్వామికవాదులు మేల్కొని యీ వైఖరికి తీవ్రమైన అసమ్మతితెలిపి, ఎలుగెత్తి ఖండించడం అవసరం. ఇప్పుడు సమావేశమవుతున్న శాసనసభ యీ విషయాన్ని దృష్టిలోకి

జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులపై విచారణ

సిర్పూరులో

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

దోపిడీలు, లూటీలు, గృహదహనాలు మొదలైన నేరాలపేరుపై జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులపై ఇక్కడ విచారణ జరుగనున్నది ఈ సమయంలో పట్టణంలో శాంతి భద్రతల రక్షణకుగాను ప్రభుత్వం 144 వ సెక్షన్ విధించినట్లు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తోంది

రాష్ట్రజాతీయ ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ జి సంజీవరెడ్డిని మరి 21 మంది అనుచరులను ఈపై నేరాలపేరు క్రింద విచారించ నున్నారు

ఈ కేసు విచారణ క్రితంసారి జరిగినప్పుడు జాతీయ ట్రేడ్‌యూనియన్‌కు చెందిన కార్యకర్తలు కోర్టువద్ద నినాదాలుచేసి అల్లరి చేశారనీ, సాక్షులను భయపెట్టి చెదరగొట్టారనీ తెలుస్తోంది

ఇప్పుడు జారీచేసిన 144 వ సెక్షన్ పట్టణ పారిశ్రామిక ప్రాంతాలకు పరిమితం చేయబడింది రేపు ఈ కేసు మున్సిఫ్ మేజస్ట్రేట్ ముందు విచారణకు వస్తుంది (వి వి)

హైద్రాబాద్ చేనేత కేంద్ర సహకారసంఘ వార్షికోత్సవం

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

హైద్రాబాద్ చేనేత కేంద్ర సహకారసంఘ పదవవార్షికోత్సవాలుపద్మశాలి హాస్టల్‌వద్ద ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమౌతుంది ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉత్సవాలను ప్రారంభించుతారు

బాలల బిల్లు

సెలెక్టు కమిటీకి పంపాలని రాజ్యసభ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రాజ్యసభలో నేడు మూడున్నర గంటలపాటు చర్చ జరిగిన అనంతరం బాలల బిల్లును ఒక సంయుక్త సెలెక్టు కమిటీకి పంపాలని నిర్ణయించారు సభ్యులందరు యీబిల్లును హర్షించారు

కేంద్రపాలన క్రిందనున్న ప్రాంతాలలో అనాథ బాలబాలికలకు రక్షణ, పోషణ, తిర్ఫీదు, విద్య, పునరావాసం కలుగజేయాలని యీ బిల్లు ఉద్దేశిస్తుంది బాలనేరస్తులను విచారించే కోర్టుల ఏర్పాటును కూడ యీ బిల్లు ఉద్దేశిస్తుంది

శాసనసభల హక్కులపై వాదోపవాదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

పార్లమెంటులోను, శాసనసభల్లోను జరిగే కార్యకలాపాలను వాస్తవంగా, విశ్వాసపాత్రంగా రిపోర్టుచేసి ప్రచురించినపుడు దానిని నిషేధించే హక్కు పార్లమెంటుకు గాని, శాసనసభలకు గాని వున్నదా అనే సమస్య సుప్రీంకోర్టు ముందు మరోసారి తలెత్తింది

ఈ కేసు పాట్నాలోని ఇంగ్లీషు దినపత్రిక "సెర్చ్‌లైట్" సంపాదకునికి సంబంధించినది వీరి పేరు శ్రీ ఎం ఎస్ ఎం శర్మ వీరొక రిట్ పిటీషన్‌ను సుప్రీం కోర్టులో దాఖలు చేయగా అది ఎనిమిదిమంది జడ్జీలుగల స్పెషల్ బెంచి ముందుకు విచారణకొచ్చింది ప్రస్తుతం రాజ్యాంగ రీత్యా యీ హక్కు విషయమై కోర్టులో వాదోపవాదాలు సాగుతున్నాయి

ఆంధ్రలో పరిశ్రమాభివృద్ధి పట్లు కేంద్రం చిన్నచూపు

ప్రణాళికశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారి పత్రికా గోష్ఠి

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

పరిశ్రమల అభివృద్ధి చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం సముచిత స్థానం యివ్వడంలేదనీ, ఈ విషయంలో ఆంధ్రకు అన్యాయం జరుగుతూందనీ ప్రణాళిక శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ పత్రికల వారితో అన్నారు

శ్రీ రంగారెడ్డి ఇంకా యిలా అన్నారు

ప్రణాళికలో దేశమొత్తంపై పరిశ్రమలకు రు 890 కోట్లు కేటాయించితే ఆంధ్రప్రదేశ్‌కు రు 14కోట్ల 16 లక్షలు మాత్రమే కేటాయించారు అంటే నూటికి 7 8 మాత్రమే ఆంధ్రకు యిచ్చారన్నమాట కాని మొత్తం ప్రణాళికలో పరిశ్రమలకు కేటాయించింది 19 7% అందుచేత ఈ రెంటికీ ఎక్కడా పొత్తులేదు ఆంధ్ర దేశంలో ఖనిజ సంపద అపారం అయినప్పటికి పరిశ్రమాభివృద్ధికి కేటాయించినది యే మూలకూ సరిపోదు.

ఆంధ్రప్రదేశ్‌లో కలబంకిటికి సగటున రు 10 68 మాత్రమే పరిశ్రమల పెట్టుబడి ఉన్నది బొంబాయిలో రు 46 1, పశ్చిమ బెంగాల్‌లో రు 65 39, బీహారులో రు 26 80 లు ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల నుండి వచ్చే తలసరి సగటు ఆదాయం 8 రూపాయలు భారతదేశం మొత్తంపై సగటు ఆదాయం రు 20.

రాష్ట్రప్రభుత్వ ఆదాయంలో ఫ్యాక్టరీలనుండి, పరిశ్రమలనుండి వచ్చే ఆదాయం నూటికి 2 8 వంతులు దేశ మొత్తంపై వచ్చే ఆదాయం 7 5% ఆంధ్రదేశంలో పారిశ్రామికోత్పత్తికి పెట్టిన పెట్టుబడి దేశమొత్తంతోపోల్చి చూసుకుంటే నూటికి నాల్గువంతులు మాత్రమే

దేశ జనాభాలో ఆంధ్రలో 9% ప్రజలున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఖనిజాలైన బొగ్గు, ముడి యినుము, మాంగనీస్ నాల్గవస్థానంలోను, మైకా ఉత్పత్తిలో మూడవ స్థానంలోను ఉన్నది కాని, ముడి యినుము, మాంగనీస్, మైకాలపై ఆధారపడి నిర్మించే ప్రధాన పరిశ్రమలలో ఒక్క గరిడిలోని ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ తప్పితే ఏ పరిశ్రమ కూడా ఆంధ్రలో లేదు

ఆంధ్రలో కొన్ని భారీ పరిశ్రమలను నెలకొల్పుదామని అనుకున్నప్పటికీ అందుకు అనేక చిక్కులు వచ్చాయి ఆ యత్నాలు ఫలించలేదు

పరిశ్రమలలో వెనుకబడి ఉన్న ఈ స్థితిని తొలగించడానికి ఆంధ్రప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తూంది

అందుచేత తృతీయ ప్రణాళికలో నైనా ఆంధ్రలో భారీపరిశ్రమల స్థాపనకు తగినంత హెచ్చు పెట్టుబడిని కేంద్రం కేటాయించాలి

రాజమండ్రిలోని ఆంధ్ర పేపరు మిల్లు ఉత్పత్తి రోజుకు పది టన్నుల నుండి 50 టన్నులకు పెంచడానికి నిర్ణయించాము గూడూరులోని ప్రభుత్వ పింగాణ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అధికం చేయడానికి అవసరమైన భవనాలు, కొత్తరకం కొలిమి నిర్మాణం పూర్తి అయింది

బేసేత పరిశ్రమల గురించి ద్వితీయ ప్రణాళికలో 27580 మగ్గాలను సహకార సంఘాలక్రిందకు తీసుకు రావాలని అంచనావేస్తే దాదాపు 24,758 మగ్గాలు సహకార సంఘాలలో చేర్చబడినాయి 1660 లక్షల గజాల బేసేత వస్త్రాలు, 1 లక్ష 15 వేల కజాలు, బేసేత సిల్కుబట్ట, 27 వేల రగ్గులు ఉత్పత్తి కావచ్చు"

తీవ్రంగా విమర్శించారు

"ఈచర్య ఒక్క ఆఫ్రికా ప్రజలను, ప్రభుత్వాలనే గాక ప్రపంచప్రజలందరినీ కోపోద్రిక్తులను గావించి, పెద్ద ఆఘాతం కలిగించింది ఈ ప్రయోగాలను నిలిపివేయాలని పెద్ద రాజ్యాలు సంప్రదిస్తున్న సమయంలోను, నిరాయుధీకరణను సాధించే సమస్యను చర్చించడానికి మే నెలలో శిఖరాగ్ర సమావేశం జరుగబోతుండగానూ, ప్రపంచమంతా శాంతియుతసహజీవనం వైపుగా సాగిపోతున్న సమయంలోను యీ చర్య జరిగింది దీనివల్ల ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఫ్రాన్సు దేశం అమానుషంగా నిర్లక్ష్యం చేయడమే అయింది" అన్నారు

ఢిల్లీలోని ఆఫ్రికా విద్యార్థులసంఘం నగరంలో ప్రదర్శనలు జరిపిన అనంతరం సభజరిపి తమ నిరసన తెలిపారు

అమెరికాలో అధ్యక్షభవన ప్రతినధి ఒకరు నేడు విలేఖరులతో మాట్లాడుతూ ఐసెన్‌హోవరు ఫ్రెంచి అధ్యక్షునికి పంపిన లేఖలో ఈ సహారా అణుప్రయోగం విషయం వుందో లేదో తనకేమీ తెలియదన్నారు

సహారా అణుప్రయోగంపై ప్రపంచమంతటా నిరసనలు

కైరో, ఫిబ్రవరి 15

ఆసియా, ఆఫ్రికాదేశాల సంఘీభావ సంఘం నేడిక్కడ సమావేశమై ఇందులో సభ్యులైన దేశాల ప్రభుత్వాలు ఫ్రాన్సు జరిపిన అణుబాంబు ప్రయోగానికి నిరసనగా ఆ దేశంతో సంబంధాలన్నీ తెగతెంపులు చేసుకోవాలనీ, ఫ్రెంచి ఆస్తిపాస్తులన్నింటినీ స్తంభింపజేయాలనీ కోరింది

ఈ సమావేశానికి 11 ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రధాన ప్రతినిధులు హాజరైనారు ఫ్రెంచి చర్యను ఖండిస్తూను, యీవిధంగా ఫ్రాన్సు మరికొన్ని నేరాలు చేయకుండా విశ్వరాజ్య సమితి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూను తీర్మానించారు

ఇక్కడ జరిగిన ఒక నిరసనసభలో యీసంఘ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆసియా, ఆఫ్రికా దేశాలన్నీ ఫ్రాన్సు జరిపిన దుష్టచర్యకు నిరసనగా గట్టిచర్యలు తీసుకోవాలని కోరారు

దక్షిణ కొరియా ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఫ్రెంచివారి వస్తువులను అందరూ బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు

మరికొన్నిదేశాల నిరసనలు

ఫ్రెంచివారి సహారా అణు ప్రయోగానికి నిరసన పరంపరలు వివిధ దేశాల నుండి వస్తున్నాయి

ఘనావార్తాపత్రికలన్నీ యీచర్యను ఖండించాయి, గత శనివారంనాడు ఫ్రెంచి ఆస్తులను స్తంభింపజేస్తూ తీసుకున్న చర్యను గురించి ఆర్థికమంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు వివరిస్తూ దాని అర్థం ఫ్రెంచివారు తమ ఆస్తిని ఘనానుండి బయటకు పంపే అవకాశం మాత్రమే లేదనీ, దేశంలో పలు మామూలుగానే వ్యాపారం చేసుకొనవీలవుతుందనీ తెలిపారు

ఇక్కడ ఫ్రెంచివారి ఆస్తులు మొత్తం 50 లక్షల పౌన్లు విలువ వుంటుందని అనధికార వ్యాపార వర్గాలద్వారా తెలుస్తోంది

ఇక ఈజిప్టు సరిహద్దులలో గైడెడ్ యంత్రాలతో శాస్త్రవేత్తలు సిద్ధంగా వుండి, అక్కడి వాతావరణంలో ఏ సమయంలో రేడియో ధార్మికశక్తి పెరిగినా దానిని గురించి దేశాన్ని హెచ్చరించడానికి కార్యక్రమం చేసుకొని పనిచేస్తున్నారు

మొరాక్కో రాజుకు నిషేధంలో నున్న కమ్యూనిస్టుపార్టీ ఒక టెలిగ్రాం పంపింది అందులో ఇప్పటికీ ఫ్రాన్సు అధీనం క్రింద నున్న మొరాక్కో భూమిని విముక్తి చేయడానికీ, ఫ్రాన్సుపై ఆంక్షలు విధించడానికీ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు

సూడాన్‌లో విదేశాంగ మంత్రి అహమద్ ఖేయిర్ అక్కడి ఫ్రెంచి రాయబారికి తమ నిరసన తెలిపారు ఇలాంటి ప్రయోగాలు ఇంకా జరిగినట్లయితే తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు కొన్ని సూడాన్ పత్రికలు ఫ్రెంచివారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్రాశాయి లిబియా ప్రధాన మంత్రి అబ్దుల్ మజీద్‌కుబర్ కూడ తమ ఆందోళనను వెల్లడించారు, ఇది చాల అమానుషచర్య అన్నారు

లాగోస్ జాతీయ యువజన సమితి ఫ్రెంచి వారిపై ఆంక్షలు విధించాలని కోరింది

పశ్చిమజర్మనీ హర్షం

ఫ్రాన్సు జరిపిన సహారా అణుప్రయోగానికి పశ్చిమజర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తమ ప్రభుత్వ హర్షాన్ని వెలిబుచ్చారు దీని ఫలితంగా ఆటం బాంబులను ఉత్పత్తి చేయడం జరిగితే "మా ఫెడరల్ రిపబ్లిక్, మిత్రులైన వారి మిలిటరీ బలాన్ని వృద్ధిచేస్తుంది" అన్నారు

రెండు బెల్జియం వార్తాపత్రికలు దీనివల్ల ఫ్రాన్సు స్థానం బలపడిందని వ్రాశాయి

శ్రీమతి నెహ్రూ వ్యాఖ్య

ఆఫ్రికా - ఆసియా సంఘీభావ సంఘం భారతీయ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ నేడొక ప్రకటనచేస్తూ ఫ్రెంచివారి చర్యను తీవ్రంగా విమర్శించారు

"ఈచర్య ఒక్క ఆఫ్రికా ప్రజలను, ప్రభుత్వాలనే గాక ప్రపంచప్రజలందరినీ కోపోద్రిక్తులను గావించి, పెద్ద ఆఘాతం కలిగించింది ఈ ప్రయోగాలను నిలిపివేయాలని పెద్ద రాజ్యాలు సంప్రదిస్తున్న సమయంలోను, నిరాయుధీకరణను సాధించే సమస్యను చర్చించడానికి మే నెలలో శిఖరాగ్ర సమావేశం జరుగబోతుండగానూ, ప్రపంచమంతా శాంతియుతసహజీవనం వైపుగా సాగిపోతున్న సమయంలోను యీ చర్య జరిగింది దీనివల్ల ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఫ్రాన్సు దేశం అమానుషంగా నిర్లక్ష్యం చేయడమే అయింది" అన్నారు

ఢిల్లీలోని ఆఫ్రికా విద్యార్థులసంఘం నగరంలో ప్రదర్శనలు జరిపిన అనంతరం సభజరిపి తమ నిరసన తెలిపారు

రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రాష్ట్రపతి ప్రసంగంపై నేడు లోక్‌సభలో చర్చప్రారంభమైంది భారత-చైనాల సంబంధాలు, ఉన్నత పదవుల్లో వున్నవారిపై లంచగొండి కేసుల విచారణకు ట్రిబ్యునల్ నియామకం, బొంబాయి రాష్ట్ర విభజన, ఆహారకొరత, ధరల పెరుగుదల, పుదుచ్చేరి వగైరా ప్రాంతాల అప్పగింత మొదలు గాగల అనేక సమస్యలను గురించి ఈ సందర్భంలో సభ్యులు ప్రస్తావించారు

చర్చ నాలుగు రోజులపాటుజరుగుతుంది గురువారంనాడు చర్చకు ప్రధానిసమాధానం చెపుతారు

రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతను తెలుపుతూ ప్రతిపాదించబడిన తీర్మానానికి ప్రతిపక్ష సభ్యులు దాదాపు 150 సవరణలను ప్రతిపాదించారు

చైనా ప్రభుత్వం చెప్పిన మరతులను భారత ప్రభుత్వం అంగీకరించరాదనీ, ఉభయ దేశాల ప్రధానులు సమావేశం కారాదని కోరుతూ పి యస్ పి, జనసంఘం, గణతంత్ర పరిషత్, స్వతంత్ర సభ్యులు కలిసి సంయుక్తంగా ఒక సవరణను ప్రతిపాదించారు

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఆశోకమెహతా ప్రసంగిస్తూ, "భారత భూభాగంనుండి చైనావారు వైదొలగకముందు" చైనా ప్రధానిని భారత ప్రధానమంత్రి కలుసుకోరాదని అన్నారు చైనావారు మాక్‌మాహన్ రేఖను సరిహద్దుగా అంగీకరించితేనే సంప్రతింపులకు భారతదేశం పూనుకోవాలని కూడా ఆయనఅన్నారు ఈ షరతులను చైనా పొప్పుకొనకుండా మన ప్రధానమంత్రి చైనా ప్రధానితో కలుసుకొంటే భారతదేశానికి హాని కలుగగలదన్నారు

ఉన్నత పదవుల్లోవున్న వారిపైగల లంచగొండితనం ఆరోపణలను విచారించేందుకు స్వతంత్ర అధికారాలుగల ఒక సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ మెహతా కోరారు

ఈ సందర్భంలో శ్రీ మెహతాకు, శ్రీ నెహ్రూకు కొద్ది వాగ్వివాదం జరిగింది

కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ మాట్లాడుతూ చైనా "విశ్వాసఘాతుకంగా వ్యవహరించిందని రాష్ట్రపతి తనప్రసంగంలో అనడం అత్యంత శోచనీయమైన విషయమున్నారు ఉభయ దేశాల మధ్యగల తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకొందామని ప్రతిఒక్కరూ కోరుతున్న ఈ సమయంలో, ఈ విధంగా ఆరోపణలు చేసుకోవడం ఏ మాత్రం సముచితంగా లేదని ఆయన అన్నారు

లంచగొండి కేసుల విచారణకు ట్రిబ్యునల్‌ను నియమించాలన్న సూచనను కూడా ప్రొఫెసర్ ముఖర్జీ బలపరిచారు

చైనా విశ్వాసఘాతుకంగా ప్రవర్తించిందని రాష్ట్రపతి అనడం సరిగానే వున్నదని శ్రీ విశ్వనాథరెడ్డి (కాంగ్రెసు-ఆంధ్ర), మాజీ ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ అన్నారు

జైయిన్ మంత్రిపదవినుండి రాజీనామా యిచ్చినతరువాత సభలో ప్రసంగించుట యిదే మొదటిసారి ఆయన సామాజిక వికాస కేంద్రాల కార్యక్రమాన్ని అంతటినీ డుయ్యబట్టారు పూర్తిబాధ్యతతోనే తానిలా విమర్శించుతున్నానన్నారు మంత్రివర్గంనుండి రాజీనామా యిచ్చిన తరువాత సామాజిక వికాస కేంద్రాల కార్యక్రమాలను పరిశీలించడంలోనే తన కాలాన్ని గడిపానని ఆయన చెప్పారు

నేడు చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు ఆహారకొరతను గురించీ, ధరలు పెరుగుదలను గురించీకూడా ప్రస్తావించారు

రేడియోకిరణాలద్వారా పుట్టుకురుపు చికిత్స

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

పుట్టుకురుపు వ్యాధిని ఆదిలోనే కనిపెట్టడానికిగాను పరిమిత సంఖ్యలో కొన్ని కేంద్ర రేడియోకిరణ చికిత్స కేంద్రాలు వీటికి అనుబంధంగా ఎక్కువ సంఖ్యలో వైద్యాలయాలు నెలకొల్పాలని కలకత్తా యూనివర్సిటీ మెడికల్ కాలేజీ రేడియోకిరణ చికిత్స అధ్యాపకుడు డాక్టర్ ఎన్ బి రాయ్ ఇక్కడఅన్నారు

రేడియోలజీ భారత కాంగ్రెసు సభలో మాట్లాడుతూ రేడియోకిరణ యంత్రాలను, శిక్షణ పొందిన వారే వినియోగించాలన్న చట్టం అవసరమన్నారు ప్రతి పది లక్షల మందిలో రెండువేలమందికి పుట్టుకురుపువ్యాధి సోకుతున్నదనీ, సంవత్సరానికి 8 లక్షలమంది ఈ వ్యాధికి గురిఅవుతున్నారనీ శ్రీ రాయ్ అన్నారు "ఇందులో నూటికి 60 మంది చికిత్సకు పనికిరాని, ముదిరిపోయిన దశలో ఉంటున్నారు మిగిలిన రెండు లక్షల మందికి రేడియోకిర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
హైవేసు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు ప్రసిద్ధి వహించిన పర్ములనుండి, సూపరింటెండింగు యింజనీరు, పబ్లిక్ వర్క్సుశాఖ హెడ్ క్వార్టర్సు సర్కిల్ హైద్రాబాదు వారిచే ది 4-3-1960 సా॥ 3-30 గం॥లకు మీరు ఆలంహిమాయత్ సాగర్ రోడ్లు మైలు %నుంచి మైలు 7/1-149 (హైద్రాబాదు జిల్లా) కు బ్లాక్ టాపింగు మరియు సీలు కోటింగు చేయుటకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును

ది 4-3-60 సా॥ 4గం॥లకు టెండర్లు తెరువబడును టెండరు దార్లు నియమించిన ప్రతినిధులు ఆరోజున హాజరు కావచ్చును

1 వివరములు కంట్రాక్టువిధానము పనివిధానము పీస్ వర్కు కె 2 2 వివరములు కంట్రాక్టు మొత్తము పనివిధానము రూ 1,28,800/- 3 వివరములు బయానా సొమ్ము మొత్తం పనివిధానము రూ 3220/ 4 వివరములు పనిపూర్తి చేయవలసిన కాలము పనివిధానము 9 నెలలు

ఈ క్రింద సంతకము చేసినవారి ఆఫీసు నందు టెండర ఫారములు స్పెసిఫికేషన్సుతోసహా ది 22-2-60 నుంచి 1-3-60 వరకు ఆఫీసు పని చేయు కాలమునందు రూ 13-26 కు అమ్మబడును

బయానా సొమ్ము మొత్తము ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారు డివిజనువారి పేర ఈ క్రింద ఉదహరించిన పద్దులకు చలాను ద్వారా జమకట్టగలరు

Minor Head — P deposit and advances P II deposit not bearing interest Minor head other deposits on account of departmental & Judicial deposits civil deposits, Revenue deposits, Earnest money deposits onbehalf of the Executive Engineer Roads Division Hyderabad and the duplicate challan appended to the challan

సం॥ టి. వీరనాథ్‌రాయి
సూపరింటెండింగు యింజనీరు
హెడ్ క్వార్టర్సు సర్కిల్ హైద్రాబాద్

రేడియో

గురువారం, ఫిబ్రవరి 18

విజయవాడ

(357 1 మీ, 840 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు వార్తలు, 7-15 షేక్ ఖాన్ సాహెబ్ నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆంగ్ల వార్తలు, 8-15 హిందీ వార్తలు, మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హైదరాబాదు వారిచే) 1-0 షేక్ ఖాన్ సాహెబ్ నాదస్వరం 1-30 యువకుల గీతాలు, 1-50 తెలుగు వార్తలు, 3-30 వీణ నిలయవిద్వాంసుడు, 3-45 మా॥ పాఠశాలలకు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 ప్రసంగం (హైదరాబాదు), 7-45 రాగం-తానం-పల్లవి (తిరుచ్చి రికార్డులు), 8-0 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రికార్డులు), 8 40 ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి, 9-0 ఆంగ్ల వార్తలు, 9-15 ఫిల్మ్ సంగీతం, 9 30 అఖిల భారత సంగీతం- రూపక కార్యక్రమం (ఢిల్లీ నుండి రికార్డులు), 10-30 సమాప్తి

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు వార్తలు, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆంగ్ల వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీతపాఠము, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 స్త్రీలకు (ఉర్దూ), 1-30 భజనావళి, 2-0 శాస్త్రీయసంగీతం, 2-10 ఉర్దూ వార్తలు, 2-20 మా॥ పాఠశాలలకు [ఉర్దూ], సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీస్త్రీలకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 ఉర్దూ పద్య పఠనము, 7-30 కొందరంటారు సినెమగకం - ప్రసంగము, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం- తానం- పల్లవి (తిరుచ్చి రికార్డులు), 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢిల్లీ రికార్డులు), 8 40 విరామసంగీతం, 8-45 కె ఎస్ గోదామణి లలిత సంగీతం, 9-0 ఆంగ్ల వార్తలు, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 10-30 సమాప్తి

హైద్రాబాద్ - బి

42 02 మీ (7140 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, 80 86 మీ (9720 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 టి జె పద్మనాభన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతం, 2-20 టి కె పద్మనాభన్,

60 14 మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం 6-0 స్థానికప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 కె ఎస్ గోదామణి లలిత సంగీతం, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 సమాప్తి

"కమ్యూనిస్టులను తన్నండి; చంపండి"

నేటి కాంగ్రెసు కార్యక్రమం ఇదేనని బోనకల్లులో ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్యసూక్తి

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి12

"ఒక చెంపకొడితే రెండో చెంప యివ్వాలనే గాంధీ సిద్ధాంతం కాని ఈసిద్ధాంతాన్ని కమ్యూనిస్టుల దగ్గర అమలు జరిపితే లాభంలేదు పరమ కిరాతకులైన వాండ్లను ఎక్కడికక్కడ విరగదన్నుతుంటేనే బుద్ధివస్తుంది ఈనాడు కాంగ్రెసు అవలంబించవలసిన కార్యక్రమము 'కంటికికన్ను, పంటికిపన్ను' కాని అహింసా సిద్ధాంతం కాదు"అని ఖమ్మం జిల్లా బోనకల్లులో జరిగిన మండలకాంగ్రెసు రాజకీయసభలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ నెల 11 వ తేదీన ఖమ్మంజిల్లా బోనకల్లు గ్రామములో మండల కాంగ్రెసు రాజకీయ మహాసభలో ఉపన్యసించారు సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శీలం సిద్ధారెడ్డిగారు అధ్యక్షత వహించారు ఆరువేలమంది ప్రజలు సభకు వచ్చారు హరిజనుడైన ముఖ్యమంత్రి వస్తున్న సందర్భములో హరిజనులకు కాలవలనీ బంచరాయి భూములు, ఇండ్లస్థలాలు, మంచినీటి బావులు ఆర్థికసహాయము వగైరా అనేకం అక్కడి కక్కడే మంజూరీ ఇస్తామని చుట్టుప్రక్కల హరిజనులలో పెద్దఎత్తున ప్రచారంచేయబడింది శ్రీ సంజీవయ్యను గతంలో ఎరుగని ప్రజలు, కాంగ్రెసువాదులు ఆయనను చూడాలని, ఆయన ఉపన్యాసాన్ని వినాలని ఆశించి సభకువచ్చారు ఆయన ఉపన్యాసము ఈక్రిందివిధంగా ఉంది

ఆయన ప్రసంగసారం యిది

"స్వతంత్ర భారతదేశానికి ఒక హరిజనశ్రీ రాష్ట్రపతి అవాలని అనాడు పూజ్యబాపూజీ కలలుకన్నాడు హరిజనుడనైన నేను, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవడంతో గాంధీజీ కలలు నిజమయినాయి ఈనెలరోజులలోగా నాకు సున్నాలపై సున్నాలు జరుగుతూఉంటే నాకెంతో ఆనందంగా ఉంది. నేను హరిజనుడిగా హరిజనుల కెంతైనా మేలుచేయగలను అయితే హరిజనులను వేజిక్కించుకున్న కమ్యూనిస్టులు వారికంతో అన్యాయం చేశారు చూడండి! శాశ్వతాధ్యక్షుడు పార్టీలు మార్చి మళ్ళీ కాంగ్రెసులోకి రావాలని చూస్తున్నాడు అలాంటివాడు ఏ పార్టీలో ఉన్నా ప్రజలు కనిపెట్టి ఉండాలని హెచ్చరిస్తున్నా" అని ఆయన ఉపన్యాసాన్ని ముగించారు

కాంగ్రెస్ రాజకీయ స్వార్థం

పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం సందర్భంలో

ఖమ్మం, ఫిబ్రవరి 15

ఉద్యోగాల నియామకంలో ప్రభుత్వ సాంప్రదాయాన్ని కాలదన్ని ఖమ్మం పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ మాదిరాజు రామకృష్ణారావు గారిని నియమించినట్లు రూఢిగా తెలుస్తున్నది

రామకృష్ణారావుగారు రెండు నెలలకు పూర్వం జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శిగా వుండేవారు జిల్లా కాంగ్రెసు నాయకులు ఆయనకు ఈ ఉద్యోగం ఆశచూపి పి యస్ పి కి రాజీనామా పెట్టించి కాంగ్రెసులో సభ్యునిగా చేర్చుకున్నారు

ప్రస్తుతం ఇచ్చట పబ్లిక్ ప్రాసిక్యూటరుగా పనిచేస్తున్న వారిని, మరి ముగ్గురు పేర్లను పై ఉద్యోగానికి సిఫార్సుచేస్తూ జిల్లాఅధికారులు ప్రభుత్వానికి నాలుగు నెలలక్రితం వ్రాసినట్లు తెలుస్తున్నది. పై నలుగురి పేర్లలో ఇప్పటివరకు పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటరు పేరుకే గట్టిగా సిఫార్సు చేసినట్లు వదంతి గత డిసెంబరునెలలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాదిరాజు రామకృష్ణారావుగారి అభ్యర్థిత్వాన్ని గురించి తమ అభిప్రాయాన్ని తెలుపమని జిల్లా అధికారులకు వ్రాశారట కాని వారు రెండవసారి కూడా రామకృష్ణారావుగారి పేరును సిఫార్సు చేయలేదని తెలుస్తున్నది రామకృష్ణారావుగారు ఏ క్రిమినల్ కేసులలోనూ, కోర్టుముందు హాజరు కాలేదనీ, ఒకటి, రెండు సివిల్ కేసులలో మాత్రమే హాజరయ్యారనీ, అందువల్ల ఆయన పేరును సిఫార్సు చేయలేదని ఇచ్చట బార్ అసోసియేషన్‌లోని లాబీకర్రాలలో అనుకుంటున్నారు దాంతోపాటు ఏవైపునుంచి చూచినా ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటరే ఆ ఉద్యోగానికి అర్హుడని మరోసారి అధికార్లు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది

ఈ ఉద్యోగానికి ఆశించిన మరో కాంగ్రెసు అభ్యర్థి తన్ను నియమించవలసిందిగా కొద్దిరోజులకు పూర్వం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కోరినట్లు వినికిడి అయితే ఆయన అధికార కాంగ్రెసుగ్రూపుకు చెందినవారు మాత్రం కాదు

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల్లో ఈ జిల్లానుంచి పున్న ప్రతినిధులవోట్లు వేయించుకోడానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని సిఫార్సును అంగీకరించి రామకృష్ణారావుగారిని నియమించక తప్పదని శ్రీ సంజీవయ్య తెలిపారట

సభలు - సమావేశాలు

మహబూబ్‌నగర్ జిల్లా గీతపని వారలసంఘం సమావేశాలు ఈ నెలలో ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయబడ్డాయి

17 ఆత్మకూరు తాలూకా కాటుంట్ల గ్రామం, 20 కొల్లాపురం తాలూకా స్థానికం, 22 నాగర్ కర్నూల్ తాలూకా పెద్దపల్లి, 25 అచ్చంపేట తాలూకా స్థానికం

* * *

పత్తెనపల్లి తాలూకా రైతుసంఘ కార్యవర్గసభ్యుల, ప్రత్యేక ఆహ్వానితుల సమావేశం ఈనెల 21 వ తేదీ పగలు 3 గంటలకు పత్తెనపల్లిలో జరుగుతుంది జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ మాదాల నారాయణస్వామిగారు సమావేశంలో పాల్గొంటారు

పోలీసుల లంచగొండితనం

ఖమ్మం, ఫిబ్రవరి 14

ఇల్లెందు పోలీసు స్టేషన్ క్రిందవున్న బోడుగ్రామ పోలీసు సాహెబులో అయినయ్య, నాయుడు అనే కానిస్టేబుల్సు ప్రజలను బెదరించి లంచాలు కాజేస్తున్నారు

వర్గల గాదయ్య (కొప్పురాయి) అనే కోయరైతును బెదరించి ఒక కోడిని ఎత్తుకుపోయారు

జార ముత్తయ్య, జార కన్నయ్య (కొత్తూరు) అనే కోయరైతులు బోడు నుంచి వెళుతుండగా జేబులో వున్న రు 10 లు కాజేశారు కుంజా రామయ్య (ముర్రట్ల) అనే మరో కోయ రైతును బెదరించి రు 60 లు లంచం కాజేశారు దానిని చెల్లించడానికి తన ఎద్దునుకూడ అమ్ముకోవలసివచ్చింది జార బుచ్చమ్మ (కొప్పురాయి) అనే కోయస్త్రీ తన భర్త చనిపోయినందువల్ల పెద్దల అంగీకారంతో మరోవివాహంచేసుకున్నది దానిపై యీ యిద్దరు కానిస్టేబుల్సు ఆమెను బలవంతంగా పోలీసుస్టేషనుకు తీసుకెళ్లి అక్కడ కక్కడే ఆమెగిత్తను అమ్మించి రు 60 లు లంచం తీసుకున్నారు మెంతెన గట్టయ్య (రామచంద్రపేట) అనే హరిజనుణ్ణి నిర్బంధించి తాము త్రాగిన సారాకోసం రు 8 లు వసూలు చేశారు

నాగార్జునసాగర్ కార్మికులకోర్కెలు

లేబర్ ఆఫీసర్ విచారణ

విజయపురి, ఫిబ్రవరి 12

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెనూరి పరంధామయ్య కార్మికుల కోర్కెలపై ఈ నెల 15 వ తేదీన ఆయనదగ్గర ఛీఫ్ ఇంజనీర్ శ్రీజఫరాలీ గారికి మెమొరాండం యిచ్చి ఆయనతో చర్చించారు సమస్యలను గురించి, ప్రభుత్వంతో సంప్రదించినతర్వాత పూర్తిసమాధానం యిస్తానని, యీలోపున వీలున్నంత వరకు పరిష్కరిస్తానని ఛీఫ్ ఇంజనీరు వాగ్దానం చేశారు

కార్మికుల కోర్కెలపై తిరిగి విచారణకోసమై గుంటూరు లేబర్ ఆఫీసర్ శ్రీ జి దస్గిర్ ఈ నెల 5 వ తేదీన ఛీఫ్ యింజనీరుకు లేఖవ్రాస్తూ 28 వ తేదీ విచారణ సందర్భంలో తమ ప్రతినిధిని పంపవలసిందిగా కోరారు అదే విచారణలో పాల్గొన వలసిందిగా యూనియన్ ప్రధాన కార్యదర్శికి కూడా వ్రాశారు

గృహవసతికోసం ఉద్యోగుల రాయబారం

ప్రాజెక్టు ఎంప్లాయీస్‌లో 100 కి 50 మంది వరకూ నేటికీ గృహవసతి లేక పంచలపెంట వుంటున్నారు "ఇ" టైపుక్వార్టర్సు కడుతుండగా 100 గదులలో పైఅధికారుల అనుమతి లేకుండానే ఉద్యోగులుప్రవేశించారు దానిపై క్రమశిక్షణ పేరుతో యీ ఉద్యోగులపై సంజాయిషీ నోటీసులు జారీ చేయబడ్డాయి

అందుమీదట, ఉద్యోగులుసుమారు 100 మంది ఈనెల 11వ తేదీ ఛీఫ్ ఇంజనీర్ వద్దకు రాయబారం వెళ్ళారు ఇళ్ళులేక తాము పడుతున్న యిబ్బందులను గురించి వివరించారు ఛీఫ్ ఇంజనీర్ సావధానంగా విని తగు ఏర్పాటు త్వరలో చేస్తామని వాగ్దానం చేశారు ఉద్యోగులు అలాగే సూపరింటెండెంటు ఇంజనీర్లవద్దకు కూడావెళ్ళి పరిస్థితులను వివరించారు గృహవసతి సమస్యయొక్క తీవ్రతను అధికారులంతా గుర్తించారు ఈ కేసులో సాధ్యమయినంతమటుకు పూర్తి ఏర్పాట్లు చేస్తామని వాగ్దానాలు చేశారు

వ్యవసాయ కూలీలు నిర్దోషులని తీర్పు

శాళిహాస్తి, ఫిబ్రవరి 13

గత సెప్టెంబరులో నెలబల్లి వ్యవసాయకూలీలపై భూస్వాములు జరిపిన దౌర్జన్యాల సందర్భంగా వ్యవసాయ కూలీలపై పెట్టబడిన కేసులో వారు నిర్దోషులని స్థానిక మేజిస్ట్రేటు మొన్న తీర్పునిచ్చారు

ఈ దౌర్జన్యాలకు కారణం భూస్వాముల స్వాధీనంలోని బంజర్లను వ్యవసాయ కూలీలు పొందారనేది భూస్వాములకు, ఆ గ్రామ పరిసర వ్యవసాయ కూలీలెవ్వరున్ను పనులకు పోవటంలేదు శాళిహాస్తికి, తూర్పు గ్రామాదులనుండి కూలీలను ఎక్కువ రేట్లిచ్చి ట్రాక్టర్లతో తీసుకొనివచ్చి పనులు చేయించుకొంటున్నారు కాని, స్థానిక కూలీలు లభించనందున దాదాపు 150 ఎకరముల భూమిని భూస్వాములు యీనాటికీ బీడుగా వుంచుకొని యుంటున్నారు

ఈ కేసులో వ్యవసాయ కూలీల తరఫున శ్రీ పి ధర్మారావుగారు వాదించారు

వినుకొండ తాలూకా నాన్ బ్లాక్ ఎన్నికలు

వినుకొండ, ఫిబ్రవరి 12

వినుకొండ తాలూకా నాన్ బ్లాకు ఎన్నికలు అన్ని నాన్ బ్లాకు ఎన్నికలతోబాటు జరుగవలసి వుండగా 1959 నవంబరు 23 వ తేదీ జరుగుతాయని అధ్యక్షులకు నోటీసులు జారీ చేశారు నాన్ బ్లాకు ఏరియాలోని 86 పంచాయతీలలో మెజారిటీ పంచాయతీ అధ్యక్షులు కమ్యూనిస్టుపార్టీ పక్షానవున్నారని కాంగ్రెసు వారి నోటమి భాయమని తేలిపోయింది ఎన్నికల్లో పోటీచేస్తే పరాజయం తప్పదని గ్రహించి కాంగ్రెసు వారు ఆఖరు నిముషాన స్టే తెప్పించారు జిల్లాపరిషత్తు ఎన్నికకు సభ్యుడు లేకుండా చేశారు

అప్పటినుండిఇప్పటివరకు కాంగ్రెస్ వారు పడరానిపాట్లన్నీ పడ్డారు కొంతమంది అధ్యక్షులను ప్రోగుచేసి, నర్సరావుపేటలో రాజాగారికోటలో దాచారు. నెలరోజులకుపైగా వారిని అక్కడే నిర్బంధించారు చివరి ఘడియల్లో ఆర్థికమంత్రి నర్సరావుపేటకు వచ్చి వారిలో ఒక్కొక్కరి చేత ప్రమాణం చేయించుకున్నారు అప్పటికే అనుమానంవున్న వారికి డబ్బుఆశ పెట్టారు చివరకు ఈ నెల 10 వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఒక్కవోటు మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి నెగ్గాడు

ఎన్నికల బందోబస్తుకొరకు రిజర్వు, లోకల్ పోలీసులు చాలా మంది వచ్చారు వారి ఆసరా వున్నదని, విజయగర్వంతో గెల్చిన అభ్యర్థి శ్రీ కందర్ల ఆదిశేషు, ఆర్థికమంత్రిఅన్న, గుట్లపల్లి సుబ్బారావుగార్లు నాయకత్వాన సుమారు నూరుమందికి పైగా రౌడీలు కర్రలతో, బాకులతో, తమకు ప్రత్యర్థికి చెందిన, అభ్యర్థులు మకాం చేసిన ఆఫీసుపై దాడిచేశారు చుట్టుప్రక్కలవున్న ప్రజలు ప్రోగయ్యేసరికి పలాయనం చిత్తగించారు

ఈ విషయం పోలీసులకు రిపోర్టు చేయబడింది కాంగ్రెస్‌వారు తమ తప్పును కప్పిపెట్టుకోవడానికి, తమకు ఓటుచేయని అభ్యర్థులను, కమ్యూనిస్టు కార్యకర్తలను, ఇతరులను కలిపి తప్పుడు కేసును బనాయించి, ముఖ్యులను అరెస్టు చేయించుటకు కృషిచేశారు వారిమీద మాత్రం పోలీసులు ఎట్టి చర్యా తీసుకోలేదు

ఈ సందర్భంలో నిన్న రాత్రి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీపులుపుల వెంకటశివయ్య, బెల్లంకొండ వీరయ్య, పెడవల్లి శ్రీరాములుగార్లు కాంగ్రెసువారి అక్రమ చర్యలను, వారు గెల్వటానికి అవలంబించిన అనీతిగర దెబ్బతీయడలను వివరించి, ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

పొందలూరు మున్సబు అక్రమాలు

కడప, ఫిబ్రవరి 14

కడప జిల్లా పొందలూరు గ్రామ మున్సబ్ చట్ట ప్రకారముగా మట్టిన శిస్తుకు 18 సెం ఫారముపైన రశీదు యివ్వడంలేదు

గత ఏడాది నీటి తీరువాను తగ్గింపు చేస్తూ ప్రభుత్వం ఉత్తరువును జారీ చేసింది. ఆ మేరకు 1867 ఫసలీకి నీటి తీరువాను తగ్గించి వసూలు చేయకుని రైతులు కోరగా పెడసెదిని పెట్టి పూర్తిగావసూలుచేశారు 1368ఫసలీకి తగ్గించి వసూలు చేస్తానని ఆరోజు రైతులకు వాగ్దానము మాత్రము చేసినారు

గ్రామంలోపెద్దరైతు, ధనవంతుడూ అయిన శ్రీ తుంగా నర్సయ్యనాయుడు నీటితీరువా తగ్గించి లెక్కచెప్పితే చెల్లించవలసిన పన్ను ఒకేతూరి పూర్తి మొత్తం చెల్లిస్తానని తెల్పినందులకు జప్తుకు తయారైనాడు

ఆ రైతు రెవిన్యూ మనియార్డరు ద్వారా తహసీల్దారుకు పైకం పంపినప్పటికి తిరస్కరించాడు తదుపరి మరియొక మనియార్డరు మున్సబుకు పంపినా తిరస్కరించాడు ఈ సందర్భములో రైతు భూమిపై వేసిన జప్తును రద్దుచేసి, పైపైకం తీసుకోమని పిటీషన్ పెట్టినా తహసీల్దారు సలాలంలో పైరు కోతకు అర్హదయివ్వకుండా డొంకతిరుగుడు సమాధానాలు చెప్పసాగారు

రాజంపేట డివిజన్ సబ్‌కలెక్టరుగారికి గ్రామ రైతుసంఘ కార్యకర్తలు జరిగిన విషయములను తెల్పగా జప్తు వుత్తర్వును రద్దుచేస్తూ వుత్తర్వుచేసి రైతైశ్వర్యంగా పరిపైరు కోసుకొనుటకు వుత్తర్వు యిచ్చారు

మున్సబుగారి ఇంటిచుట్టూ తిరిగి అదనపు శిస్తులు చెల్లించుకోలేక బ్రైజేద్వారా రైతులు చెల్లించవూను కుంటే తిహాలీదారు ఒప్పుకోవడము లేదు పైగా పంట పొలాలను తమ యిష్టమువచ్చినట్లు జప్తులు చేయడానికి పూనుకుంటూ వున్నారు (ని ని)

పెండ్లికానుక

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా సంగవరం గ్రామ ఉపాధ్యాయుడు శ్రీ కరి సత్యనారాయణరావుగారు తన వివాహసందర్భంలో జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు రు 30 లు విరాళం ఇచ్చారు

ఆకివీడులో కలరా: 5 గురి మరణం

ఆకివీడు, ఫిబ్రవరి 13

పశ్చిమగోదావరిజిల్లా ఆకివీడులో కలరావల్ల యిప్పటికి 5 గురు చనిపోయారు

జాడ తెలుపండి!

వయస్సు 5 సం॥లు, పేరు సాగ సత్యనారాయణ చామనచాయ, బొద్దుగా వుంటాడు కుడికాలు పాదముపై దెబ్బతగిలిన మచ్చ, పిర్రలమీద కూడా మచ్చలు, తల్లిదండ్రుల పేర్లు చెప్పగలడు

ఈ కుర్రవానిని నెలరోజుల క్రితం ఈ పట్టణంలో ఒక వ్యక్తి తీసికొని పోయి ఎక్కడో వదలిపెట్టు చెప్పుచున్నాడు

కుర్రవానిజాడ తెలిసిన తగిన బహుమతి ఇవ్వగలను

జి సింహాచలం,
కూరల మార్కెట్టు, రాజమండ్రి

టెండరు నోటీసు

Roc No 35/60 dated 15 2 60

దివితాలూకా కోడూరు పంచాయితీకి 1960-61 సంవత్సరమునకు యీ దిగువ పుదహరించిన సప్లయిలకు యీ క్రింద సంతకము చేసినవారిచే ది 29-2-1960 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును టెండర్లు తీసికొనబడును దాఖలు చేయబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు యీ పంచాయితీ ఆఫీసులో తెరువబడును ఇతర వివరములు యీ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును

సప్లయి చేయవలసినవి

1 1960 - 61 సంవత్సరమునకు పంచాయితీకి కావలసిన తెల్లకిరసనాయిలు ప్రతినెల సప్లయి చేయుట, చెల్లించవలసిన టెండరు డిపాజిట్టు రు 70/-

సప్లయి చేయవలసినవి

2 1960 - 61 సంవత్సరమునకు ప్రతిరోజు రెండు పూటలు పంచాయితీ రబ్బిష్‌బండి లాగుటకు దున్నపోతును సప్లయి చేయుట చెల్లించవలసిన టెండరు డిపాజిట్టు రు 20/-

(సం) వి వి రామరాజు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
కోడూరు పంచాయితీ, దివితాలూకా,
(కృష్ణాజిల్లా)

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా ముదినేపల్లి గ్రామ పంచాయితీలో యీక్రింద పుదహరించిన పనులు చేయుటకు ది 26-2-60 సాయంత్రం 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి ఆ తేదీ సాయంకాలం 4½ గంటలకు ప్రసిడెంటుగారిచే వచ్చిన టెండర్లు పరిశీలించబడును ఆపైన వచ్చిన టెండర్లు నిరాకరించబడును యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

	పనిపేరు	డిపాజిట్టు	ఎస్టిమేట్లు
1.	ముదినేపల్లిశివారు "అన్నవరం" గ్రామములోని మెయిన్ బజారుకు మట్టిపని, మరియు క్వారీరబ్బిష్ పర్చి, రోలింగ్ చేయుట	రు 100	రు 2000
2	ముదినేపల్లి పంచాయితీ లిమిట్సులోని పరసా కోటప్ప బజారుకు మట్టితోలి, రబ్బిష్ వేయుట	50	1000
3	రామానుజపురం బజారుకు మట్టితోలి, రబ్బిష్ వేయుట	40	750
4.	హరిజనవాడలోని మెయిన్ బజారుకుమట్టితోలి, రబ్బిష్‌వేయుట	70	1400
5	బందులదొడ్డి రోడ్డుకు మట్టితోలి, రబ్బిష్ వేయుట	50	950

(సం) కోడూరు వెంకటేశ్వరరావు, ప్రెసిడెంటు

చదవండి!

ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము

రచన

బాలాంత్రపు రజనీ కాంతరావు

భారతదేశపు సంగీతక్రమ పరిణామచరిత్రలో ఆంధ్రుల కృషి అనన్యసామాన్యం మన శాస్త్రీయ సంగీతానికి లక్ష్యప్రాయములైన గేయరచనలు మన భాషలో అనేకం వున్నాయి

ఆంధ్ర వాగేయకారుల చరిత్రను జనసామాన్య మందరిముందువుంచి శాస్త్రీయ సంగీత కళయందు సుముఖంగా చేసేందుకు యీ గ్రంథం రచించారు

భారతాచార్యుని మొదలు బాలమురళి వరకుగల కర్ణాటక వాగ్గేయకారుల పరామర్శ యీ గ్రంథము ఎందరో ఆంధ్ర వాగ్గేయకారులను గురించి యింత వరకూ వైటపడని చిన్న పెద్ద విషయములెన్నో సంగ్రహించి చెప్పారు

ఇలాంటి గ్రంథం తెలుగులో రావడం యిదే మొదలు

1/8 డెమ్మీ 550 పేజీలు సాదా ప్రతి రు 6 00
మేలు ప్రతి రు 8 00
(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ
పీపుల్స్ బుక్ హౌస్, హైదరాబాద్

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 15

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

కిలోకు	పాత	133	0	0
	మూన	132	8	0
	నవరత్న	86	4	0
కాండి	100 తులములు	214	0	0
	తులము	2	8	0

ధాన్యం ధరలు

24 నెంబరు	కొత్తది	రు 29	0	0
వరకసన్నాలు		27	8	0
12 నెంబరు		26	8	0
అక్కుర్రు		25	12	0
కనుమ		25	12	0

బియ్యం ధరలు

24 నెంబరు	కొత్తది	66	0	0
వరకసన్నాలు		64	0	0
12 నెంబరు		58	0	0
అక్కుర్రు		57	0	0
కనుమ		57	0	0

అనపాల ధరలు

మినుములు 240 పౌ		48	12	0
కందులు		41/-	46	0
నల్లపెసలు (మాగాణి)		44	0	0
పచ్చపెసలు		46	0	0
పచ్చపెసలు (పొట్టు)		45	8	0
పెసరలు (తేలవాళి)		47	0	0
పెసరలు (పరజాలు)		40	0	0
పనియాలు 26 కుంచాలు		37/-	39	0
ఉలవలు		40	8	0
ఆముదాలు		49	0	0
పంచదార (పుయ్యూరు)	118 వ వై			
కొబ్బరినూనె డబ్బా		40	8	0
నెల్లూరి మణుగు		7-0-0	8	0
బెల్లం "		5-8-0	7	6
మిర్చి "		22/-	25	0
నీరుల్లి		1-11-0	2	4
చింతపండు (మ) కొత్తది		7/-	14	0
నువ్వులనూనె "			32	0
కీరకేవగపప్పు 177 పౌ				
బంగారుపేట		71	0	0
కోదాడ		72	8	0
తూనె మణుగు		19	12	0
కోడి 160 పౌనులు		24	0	0
కొబ్బరికాయలు 1000		186	0	0
కందులు 100		109	0	0
తిలా ఫార్వర్డు		101	8	0

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు తరిండ కేనంత ఎక్కువైంది దేన పరిమిత పని చేశాను గొంతు మరియు గుండె బిగ్గరైన పెప్సు సీరా కోసం నేనొకరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లితి ఈ దుయిన పెప్సు బిగ్గలను తప్పు రించుచుండగా నా దగ్గు మాయమైంది

అందరి జనసరక అవిరుల క్రమంలను నిర్మూలించవని ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిగ్గరైన పెప్సును ఎల్లప్పుడూ దగ్గి దుంచుకొంటున్నాను

పెప్సు

గొంతు మరియు గుండె బిగ్గలు దగ్గుల రొమ్ము పడిశెములు, గొంతు నొప

కేరళ మంత్రివర్గ నిర్మాణం

ఢిల్లీకి శ్రీ శంకర్ పయనం

తిరువనంతపురం, ఫిబ్రవరి 15

శాసనసభలో పెద్దపార్టీ నాయకుడుగా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గవర్నరు తను ఆహ్వానించారని కేరళ శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ఆర్ శంకర్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

తాను ఢిల్లీ వెడుతున్నానీ, ఫిబ్రవరి 19 వ తేదీన తిరిగివస్తానీ, అప్పుడు మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి చర్చించగలనని గవర్నరుకు తాను తెలియజేసినట్లుకూడా శ్రీ శంకర్ చెప్పారు

శ్రీ శంకర్ నేడుదయం గవర్నరును కలుసుకొని ఒక గంటసేపు సంభాషణలు జరిపారు నూతన మంత్రివర్గాన్ని ఫిబ్రవరి 20 వ తేదీన ఏర్పరచాలని ప్రయత్నించుతున్నామని కూడా ఆయన అన్నారు

శ్రీ శంకర్ శ్రీ సాక్ ఆలీతో కలసి నేడు ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు

రెడ్డి - మెహతా భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేరళలో ఉమ్మడి మంత్రివర్గాన్ని నిర్మించే విషయమై నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతాతో తన సంభాషణలను కొనసాగించాడు

శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రధాన మంత్రి నెహ్రూను కూడా కలుసుకుని మాట్లాడారు

హైద్రాబాదు ధరవరలు

(భారత్ గ్రెయిన్ ట్రేడింగ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్) ఫోన్ 4451

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

(పల్లా 120 సేర్లు)

	రు	న	పై
సెం 24 బియ్యం	75-00	76-00	
వరికసన్నాలు	78-00	79-00	
అక్కుల్లు మొదటిరకం	64-00	66-00	
పరంగల్లు (1వ రకం)	83 00	86 00	
పరంగల్లు 2వ రకం	73-00	75-00	
సన్నబియ్యం (పాతది)	72-00	75-00	
దొడ్డిబియ్యం (కొత్తది)	60-00	61-00	
19 సెం. బియ్యం	62-0)	64-00	
జాజాతరంబియ్యం	61-50	64 00	
పాలఉప్పుళ్ళుబియ్యం	60 50	62-00	
తెల్ల జొన్నలు	47 00	48-00	
చిట్టి జొన్నలు !	38-50	40-00	
పచ్చ జొన్నలు	41-00	43-00	
పసుపు	106-00	108-00	
కందులు పెద్దవి		58-00	
కందులు చిన్నవి	45 00	48-00	
పెసలు	50-00	52-00	
లంకలు	51-00	55 00	
శెనగలు	48-00	51-00	
శెట్లం	61-00	67-00	
మిర్చి	180-00	255-00	
చింతపండు (కొత్తది)	75-00	95-00	
నువ్వులు	39-00	42-00	
గోధుమలు బస్సీ	85-00	90-00	
గోధుమలు మర్చంట్	98-00	100-00	
తరుమలు	61-00	62-00	
నువ్వులు (తెల్లవి)	100 00	105-00	
కందిపప్పు పెద్దది	79 00	80 00	
కందిపప్పు చిన్నది		68-00	
శెనగపప్పు		60-00	
పెసరపప్పు	70-00	70 50	
మినపప్పు		71 00	
లంకపిండి		50-00	
ఇలాతికాయ		70 00	
బొబ్బర్లు	47-00	48 00	
అల్లం		8 00	
ఎల్లిగడ్డలు	5-00	5-50	
పలుకునూనె		19 62	
ఆలుగడ్డ		8 75	

ఉత్తమమైన యానిడ్ లేని

స్లగ్ ఆయిల్

కొరకు

— క్రిందివారిని కల్సుకోండి —

ఎ జె బ్రదర్స్

138 రంగ్‌వాలా కాంపౌండ్, మజిగాన్ బొంబాయి - 10

ఫోన్ 76283

కమీషన్ ఏజెంట్లకు ప్రత్యేకవరతులు

ప్రపంచ ఖ్యాతిగాంచిన కాప్రజ్జాని వర్యవేక్షణ క్రింద కోయంబత్తూరు నందు తయారు అగుచున్న

UMS రేడియోలు రేడియోగ్రాములకు

ఆంధ్ర సోల్ డిస్ట్రిబ్యూటర్లు

రేడియో శోనిక్స్

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్

జనరల్ పాటర్స్‌రోడ్డు మదరాసు 2

అనుభవజ్ఞులైన డీలర్లు కావలెను

ఉన్నతపదవుల్లోవారి అవినీతిపై విచారణ

వివరాలను ఘరానాపెద్దలకు రహస్యంగా వెల్లడించడానికి దేశముఖ్ సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ఉన్నత పదవులను అధిష్టించిన వారిలోవున్న అవినీతిని గురించిన వివరాలను బాధ్యతగల ఘరానా వ్యక్తులకు రహస్యంగా వెల్లడించడానికి శ్రీ చింతామణి దేశముఖ్ అంగీకారాన్ని తెలిపినట్లు ఇక్కడి అభిజ్ఞులద్వారా తెలియవచ్చింది

తాను యీ అవినీతిని గురించి ప్రధాని నెహ్రూకు వ్రాసినప్పుడు పూర్తి బాధ్యతతోనూ, నిజాయితీతోనూ మాత్రమేవ్రాశానని తనకున్న మిత్రులైన కొంతమంది మిత్రులకు ఆయన వ్రాసినట్లుకూడా తెలియవచ్చింది

తనవద్దనున్న సమాచారం సరైనదే నని తనకు నమ్మకం కలిగినప్పటికీ ఒక న్యాయవిచారణ ద్వారానే పూర్తి యథార్థాన్ని వెల్లడిచేయడం గంచిదని అభిప్రాయంపడ్డా శ్రీ దేశముఖ్ కూడ చెబుతున్నారు

ఈ నేరారోపణలు ఇదమిత్థంగా లేవని కొందరుద్దలు, చేసే విమర్శ గురించి ప్రస్తావించి న్యాయం జరగాలంటే అది విచారణద్వారానే గాని ఆరోపణలను బహిరంగపరచడం ద్వారామాత్రం కాదని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ దేశముఖ్ చెబుతున్నారు

అకాలంగా కాకేప్రకటన అయినా చేసినట్లయితే తాను ఎవరిని విచారించాలని కోరుతున్నారో ఆ వ్యక్తుల కేసే బలహీన పడుతుందని శ్రీ దేశముఖ్ తన స్నేహితులకు వ్రాసినట్లు తెలుస్తోంది

కొందరు మంత్రులు తమ తమ శాఖలలో తమ పేర్లమీదుగా జరిగేతంతును ఎరిగియుండకపోవచ్చునని, అలాంటి సందర్భాలలో ఆ మంత్రుల బాధ్యతలు ఎంతవరకో నిర్ణయం కావలసి వుందనీ శ్రీ దేశముఖ్ అంటున్నట్లు తెలుస్తోంది ఈ నిర్ణయం జరగాలంటే అది ఒక్క న్యాయవిచారణ ద్వారానే సాధ్యమవుతుంది

కొత్తగా యీవిధంగా శ్రీ దేశముఖ్ చెప్పిన సంగతి రాజకీయ వర్గాలలో చాల ఆసక్తిని రేపుతోంది

ఈ లోపున వ్యక్తిగతంగా విచారణ జరిపించడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించారు

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఉన్నత పదవుల్లోవున్నవారి అవినీతిని గురించి విచారించేందుకు ఒక ప్రత్యేక ట్రిబ్యూనల్‌ను నియమించాల్సిన మాటే ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ ప్రతిపాదనలనుగురించి నేడు రాజ్యసభలో ప్రస్తావనకొచ్చింది.

ఈ సందర్భంలో వచ్చిన అనేక ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పుతూ, శ్రీ దేశముఖ్ తన మనస్సులో వున్న కేసుల స్వభావాన్ని గురించిమాత్రమే చెప్పారనీ, ఎక్కడా ఎవరూ అన్న వివరాలను చెప్పలేదని తెలిపారు దీనినిబట్టి ఏ కేసునుగురించీ తెలుసుకోవడం సాధ్యం కాదన్నారు ఒకటి రెండు కేసులమినహా తతిమ్మా వాటినిగురించి తెలుసుకోవడం కష్టమైనదని కూడా ఆయన చెప్పారు

"ఒక కేసు విషయంలో మాత్రం ఆయన వివరాలు చెప్పారు అది దక్షిణ భారతానికి చెందిన ఒక పాత కేసు దాని విషయమై యిప్పుడు దర్యాప్తు జరిపించుతున్నాను"

శ్రీ విశ్వనాథ్ అడిగిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ జవాబు చెపుతూ, ఇందుకోసం ప్రత్యేక ట్రిబ్యూనల్‌ను నియమించడం ఆచరణయోగ్యమైనవిషయం కాదన్నారు అయితే దృష్టికి తీసుకొనిరాబడిన ప్రతి కేసునుగురించి దర్యాప్తు జరిపి అవసరమైన చర్యలను తీసుకోవడం జరగగలదని ఆయన చెప్పారు

సంస్థానాలయంత్రిత్వశాఖపూర్వం కార్యదర్శిగా పనిచేసి యిప్పుడు స్వతంత్ర పార్టీ ముఖ్యుడుగా వున్న శ్రీ విపి మీనన్ ఉదహరించిన కొన్ని లంచంగొండి కేసులను గురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ యిలా అన్నారు

సభ్యులకు వాటిపై శ్రద్ధాసక్తులు వున్న పక్షంలో సభలో ప్రకటన చేయవచ్చు లేదా తమవద్దగల ఆధారాలను సభవారముందు వుంచవచ్చు కాని క్లుప్తంగా చెప్పాలంటే శ్రీ మీనన్ ఉదహరించిన కేసులన్నీ సర్దార్ పటేల్ సంస్థానాల శాఖామంత్రిగా వున్నప్పుడూ, శ్రీ మీనన్ ఆ శాఖకు కార్యదర్శిగా వున్నప్పుడూ జరిగినవే అప్పుడు వాటి నన్నింటినీ అటార్నీ జనరల్, బహుశా సోలిటర్ జనరల్ కూడా విచారించారు వారు ప్రభుత్వానికి ఏదో సలహా యిచ్చారు అయితే ఈ కేసులపై ఫలానిచర్యలను తీసుకోవాలని వారు సలహా యిచ్చి వుండలేదు

అప్పుడు వారిచ్చిన సలహాను రాజగోపాలాచారి, సర్దార్ పటేల్‌తో కూడిన ఒక కమిటీ విచారించింది అటార్నీ జనరల్ సలహాను వారు అంగీకరించి, అందుకు సంబంధించిన కాగితాలను వారు పంపించారు వారి నిష్పాక్షతలను నేను అంగీకరించాను అయితే ఆ కేసుల్లో పెద్దగా ఏమీ లేదు ఇదంతా కేవలం జ్ఞాపకం మీద ఆధాపడి మాత్రమే నేను చెపుతున్నాను ఇన్సూరెన్స్ వ్యవహారాలకు సంబంధించిన సర్దార్ సర్మాదాప్రసాద్ కేసుమాత్రం ఒకటి వుంది అతను పరారీ అయ్యాడు కొంతకాలానికి పట్టుబడగా అతనికి బాగా శిక్ష విధించబడింది

కౌలుదారీ రక్షణ చట్ట నిబంధనల పొడిగింపు బిల్లు

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్ర కౌలుదారీ రక్షణ చట్టం (1956) లో కౌలుదార్లకు రక్షణ కల్పించే నిబంధనలను 1960 మే నెల 31 వ తేదీనుండి ఒక సంవత్సర కాలం పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెట్ లో నేడు ఒకబిల్లుప్రకటించారు

ఈ చట్టం సెక్షన్ 10 సబ్ సెక్షన్ (2) ను 1959 లో ఆంధ్ర ప్రదేశ్ చట్టం ప్రకారంసవరించినవిధంగా కౌలుదార్లకు మరొక సంవత్సరం ఈబిల్లు రక్షణ కల్గిస్తుంది 1956 లో కౌలుదార్ల ఆర్డినెన్సు జారీచేసే సమయానికి ఉన్న కివుళ్ళు, ఆ తరువాత ఆంధ్ర కౌలుదారీ చట్టం చేసేవరకు జరిగిన కౌలు ఖరారు నామాలు 1956 జూన్ నుండి నాలేళ్ళ కాలం, లేదా ఆయా కాళ్ళ కాలపరిమితి ముగిసేవరకు అమలులో వుంటాయి

మొగటిచట్టంలో పేర్కొన్నట్లు ఈ నాలేళ్ళ కౌలుకాలం 1960 మే 31 వ తేదీతో ముగుస్తుంది దీనివలన ఎంతోమంది కౌలుదార్లు కేదఖల్ అయ్యేపరిస్థితి ఏర్పడుతూంది గనుక ఇప్పుడు ఈ బిల్లు ప్రకటించవలసి వచ్చిందని బిల్లు లక్ష్యాలు, కారణాలతో తెలియజేశారు కౌలుదార్ల సమస్య గురించి త్వరలో రాష్ట్రాన్ని కంతకూ వర్తించే సమగ్రమైన బిల్లును ప్రభుత్వం తయారు చేయనున్నది 1960 జూన్ లోగా ఈబిల్లు చట్టం అయ్యేటట్టు కనపడదు కనుక ప్రధాన చట్టంక్రింద కౌలుదార్లకు కలిగిన రక్షణను ఆ తేదీనుండి మరొక సంవత్సరకాలం పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది

వెనుకబడిన దేశాలపట్ల సోవియట్ యూనియన్ అంతర్జాతీయ బాధ్యత

—భిలాయ్ సభలో కృశ్చేవ్ వివరణ

భిలాయ్, ఫిబ్రవరి 15

వెనుకబడిన దేశాలకు సహాయపడటం సోవియట్ యూనియన్ తన అంతర్జాతీయ కర్తవ్యంగా ఎంచుకొంటున్నదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ భిలాయ్ కర్మాగార కార్మికుల సభలో ప్రసంగిస్తూ అన్నారు

వెనుకబడిన దేశం, తన కలసు ఆర్థిక వ్యవస్థను తొలగించుకొని అభివృద్ధి చెందడానికి ప్రజల దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి పారిశ్రామికీకరణ ఒక్కటే మార్గం అని కృశ్చేవ్ నేడు అన్నారు

సోషలిస్టు దేశాలు, బడుగుదేశాల అభివృద్ధికోసం హృదయపూర్వకంగా సహాయం చేస్తున్నవనీ, ఈ దేశాలు సౌభాగ్యవంతం కావడమే సోషలిస్టు దేశాల అభిమతమనీ అన్నారు

సోషలిస్టు, పెట్టుబడిదారీ దేశాలు బడుగుదేశాలకు చేస్తున్న సహాయాల మధ్యగల భేదాన్ని కృశ్చేవ్ విడమరచి చూపారు

"బడుగుదేశాలు తమ కలసు ఆర్థిక వ్యవస్థనుండి బయటపడి త్వరితగతిగా అభివృద్ధి అయ్యేందుకు వీలుగా, సోవియట్ రష్యా, ఇతర సోషలిస్టు దేశాలు ఆర్థిక, సాంకేతిక సహాయం చేస్తున్నాయి కాని పాశ్చాత్యదేశాలు చేసే సహాయం ఆయా బడుగు దేశాలపై గుత్తపెట్టుబడి ప్రాబల్యం పెరగడానికి ప్రపంచాన్ని రాజకీయంగా పరస్పర విద్వేషమూలే వేరు చేసు ముక్కలుగా చీల్చడానికి తోడ్పడుతున్నది"

"పాశ్చాత్య దేశాలు కేవలం వినియయ సరుకులు రూపంలోనే సహాయం అందజేస్తాయి ఇవి త్వరగా ఖర్చయిపోతాయి అలాంటి సరుకులకు గిరాకీ హెచ్చుతుంది కాబట్టి సహాయమందజేసే మిషతో ఈదేశాలు విపరీతమైన లాభాలు ఆర్జించడమే కాక, వెనుకబడినదేశాలు తమపైనే ఆధారపడి వుండేలాచేస్తున్నాయి బడుగుదేశాలు, తమకు కావలసినసరుకులన్నీ స్వయంగా ఉత్పత్తి చేసుకొనేలా సహాయం చేస్తున్నది ఒక్క సోషలిస్టుదేశాలే"

సోవియట్ యూనియన్ భారత దేశంతో సహా తన ఇరుగు పొరుగు దేశాల ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొని వారికి నిస్వార్థమైన సహాయం చేయడానికి అన్ని విధాలా కృషి చేయగలదని సోవియట్ రాజ్యస్థాపకుడైన లెనిన్ మహాశయుడు అన్న మాటలను శ్రీ కృశ్చేవ్ జ్ఞప్తికి తెచ్చారు లెనిన్ ఆనాడు చెప్పిన ఈ సూత్రాలను అనుసరించడమే తమ విధానమని ఆయన తెలిపారు

సామ్రాజ్యవాద దేశాల ఆర్థిక ప్రాబల్యంలోవుండి అభివృద్ధికాకుండా వున్న దేశాలకు సహాయపడి, అవి బలసంపన్నమైనదేశాలుగా ఎదిగి స్వతంత్ర శక్తి కావడానికి సహాయపడటం సోవియట్ యూనియన్ తన అంతర్జాతీయ కర్తవ్యంగా భావించుతుందనిశ్రీ కృశ్చేవ్ చెప్పారు భారత-సోవియట్ దేశాలమధ్య నేడు జరుగుతున్న సాంకేతిక, ఆర్థిక సహకారమే ఇందుకు నిదర్శనమన్నారు భిలాయ్ కర్మాగార నిర్మాణంలో ఈ సహకారకృషి ఫలించుతున్నదన్నారు

ఆయన ఇంకాయిలా అన్నారు

సోవియట్ యూనియన్ తన ఆర్థిక విధానాన్ని అభివృద్ధి చేసుకొనడానికి ప్రయత్నించుతున్న తొలి దినాల్లో ఇతరు లెవరూ దానికి సహాయపడేందుకు ముందుకురాలేదు పైపెచ్చు సోవియట్ యూనియన్ అభివృద్ధి చెందకుండా అనేక అడ్డంకులను కల్పించిన దేశాలు వున్నాయి ఈ అడ్డంకులన్నింటినీ అధిగమించి మా దేశం విజయం సాధించగలిగింది నేడు అది అమెరికాను సహితం అధిగమించి ముందుకు పోవడానికి ప్రయత్నించుతోంది పదిపండ్రెండు సంవత్సరాల్లోఉత్పత్తిలోనూ, అత్యున్నతదేవన ప్రమాణములోనూ, తక్కువగంటలు పనిచేయడంలోనూ ప్రపంచంలోఎల్లా సోవియట్ యూనియన్ ప్రప్రథమ స్థానాన్ని సాధించుకోగలదు

తమ ఆర్థిక విధానాన్ని పెంపొందించుకోడానికి ప్రయత్నించుతున్న దేశాలకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందించడం నేడు అమలులోనికివచ్చిన ఒక నూతన పరిణామం ఈ విధంగా సహాయపడడం కొద్ది సంవత్సరాల క్రిందట పూర్తిగా అసాధ్యమైన విషయంగా వుండేది అంటే అప్పుడు కొన్ని దేశాల ప్రజలు దారిద్ర్యంతో బాధపడటంలేదనికాదు, వారు సహాయంకోసం, అభివృద్ధికోసం ఆరాట పడటంలేదని అర్థం చేసుకోరాదు కాని అప్పుడు సోవియట్ యూనియన్ వెనుకబడినదేశాలకు ఆర్థికంగా, సాంకేతికంగా సహాయపడగల స్థితిలో లేదు

ఆతర్వాత శ్రీ కృశ్చేవ్ భిలాయ్ కర్మాగారాన్ని గురించి ప్రస్తావించి యిలా అన్నారు

సోవియట్ యూనియన్‌లోవున్న అనేక ఉక్కు కర్మాగారాలకంటే కూడా భిలాయ్ కర్మాగారం ఇంకా బాగున్నదని నాకు చెబుతున్నారు దానికి కారణం లేకపోలేదు ఇప్పుడు శాస్త్రమూ, సాంకేతిక విజ్ఞానమూ త్వరితగతిని అభివృద్ధి చెందుతోంది భిలాయ్ కర్మాగార నిర్మాణానికి అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరించారు దీని తరువాత నిర్మించబడే కర్మాగారానికి యింకా ఆధునికమైన పద్ధతులను అనుసరిస్తారు చైనాలో సోవియట్ నిర్మించిన మోటారుకార్ల కర్మాగారంమాదేశంలోనికర్మాగారాలకంటే ఆధునికమైనది దానికి ఆధునిక యంత్రాలన్నీ అమర్చబడినాయి ఇటీవలనే కనిపెట్టబడిన ఆధునిక యంత్రాలను కూడా చైనాకు మేము సరఫరా చేశాం

భారతదేశంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు బాగా పుంజుకొంటున్నాయి భిలాయ్ కర్మాగారం యేడాదికి 25 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలదు కొత్త వాటిని నిర్మించడానికి బదులు ఈ కర్మాగారాన్నివి సరింపచేసుకోవడమేకుంచిది ఇందువలన చాలవరకూ ఖర్చు తగ్గుతుంగి భారతదేశంలో చక్కటి ముడి ఇనుముపుంది అందువలన ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఇక్కడ చక్కటి అవకాశాలు వున్నాయి

భిలాయ్‌లో కృశ్చేవ్ పర్యటన విశేషాలు

భిలాయ్, ఫిబ్రవరి 14

కృశ్చేవ్ భిలాయ్ పర్యటనగురించి పి టి ఐ విలేఖరి ఈక్రింది ఈవివరాలు తెలియజేస్తున్నాడు

సోవియట్ ప్రధాని సోవియట్-భారత బాలబాలికల సమావేశానికి రాగానే ఎల్లలు దేజీలతో స్వాగతం ఇచ్చి ఆయనపైపూలుచల్లారు ప్రసంగానంతరం 'చాచాకృశ్చేవ్ జిందాబాద్", 'హిందీ యాసీ భాయీ, భాయీ", "చాచా నెహ్రూ జిందాబాద్" అని నినాదాలు యిచ్చారు

భిలాయ్ ఫ్యాక్టరీ నలుమూలలూ ప్రధాని కృశ్చేవ్ సందర్శించినపుడు జనరల్ మేనేజరు శ్రీ శ్రీవాత్సవ ఆయనవెంట ఉన్నారు అనేకవేల్ల భారతీయ కార్మికులను వారు ఏవిధంగా పనిచేస్తున్నదీ ప్రశ్నలడిగి తెలుసుకుని వారితో కరచాలనంచేస్తూ వచ్చారు

రాయపూర్ నుండి భిలాయ్ వచ్చే దోవలో ప్రజలు పెద్దపెట్టున జయజయ ధ్వానాలతో స్వాగతం యిచ్చినపుడు ప్రధాని కృశ్చేవ్ కృతజ్ఞతా సూచకంగా చాలాసార్లు చేతులు వూపారు 30 మైళ్ళు వెళ్ళడానికి పట్టిన 90 నిమిషాలలో ఇంచుమించు అంతసేపూ కారులో కృశ్చేవ్ నిలబడే ఉన్నారు

న్యూఢిల్లీ నుండి, ఇచటి సమీపాన గల విమానాశ్రయానికి ప్రత్యేక ఇల్యూషిన్ విమానంలో బయలుదేరిన క్రిశ్చేవ్ వెంట సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, భారతదేశంలో రాయబారి శ్రీ విపి ఎస్ మీనన్ ఉన్నారు విమానాశ్రయంలో వారికి స్వాగతం యివ్వడానికి వచ్చిన వారిలో భిలాయ్ జనరల్ మేనేజరు శ్రీ శ్రీవాత్సవ, రాయపూర్ డివిజనల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు ముందలైనవారున్నారు

కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయిషా ప్రధాని కృశ్చేవ్‌తో కలిసి భిలాయ్ బయలుదేరారు భిలాయ్ వాగానే కృశ్చేవ్‌కు స్వాగతం యివ్వడానికి వచ్చిన వారిలో చంటిపిల్లలను ఎత్తుకున్న రమ్యక్, భారతీయ మహిళలు కూడా ఉన్నారు

రాత్రి జరిగిన విందులో ప్రధాని కృశ్చేవ్ పశ్చిమ రాజ్యాల సహకారం గురించి మాట్లాడుతూ ఈ విషయాలను తెలియజేశారు

"పశ్చిమ రాజ్యాలు భారతదేశంలో రెండు ఉక్కు ఫ్యాక్టరీలు (రూర్కెలా, దుర్గాపూర్) నిర్మించాయి గనుక వారు సహాయం చేయడంలేదా? కనుక వారి సహాయం నమ్ముదగిందే కదా అని అనవచ్చు నమ్ముదగిందే కాదనే నేను అంటాను పెట్టుబడిదారీ దేశాలు భారతదేశానికి ఎందుకు సహాయం చేస్తున్నాయి? అని యిచ్చే అప్పులు వగైరాల మరకులు ఏమిటో నాకు తెలియదు కాని పెట్టుబడిదారీ దేశాలు తమ పెట్టుబడి తగిన లాభం తీయకపోతే యివ్వనీయివ్వవు నాకు పెట్టుబడిదారీ దేశాలపై ఎందుకు అపనమ్మకమంటే, బడుగుదేశాలు కనుక అభివృద్ధిపొందితే పెట్టుబడిదారీ దేశాల లాభాలు పడిపోతాయి వారి మార్కెట్లు తుంచివుకుపోతాయి "స్వేచ్ఛా ప్రపంచమని" వారు, "పెట్టుబడిదారీ బానిసత్వం" మని రవ్వన్నుచెప్పే ప్రపంచంలో భారతదేశాన్ని కట్టిడాంచడానికే పెట్టుబడిదారీ దేశాలు ఈ సహాయం చేస్తున్నాయి

దేశంలోని వనరులను విదేశాలలో సహకార ప్రాతిపదికపైన, లాభిచ్చి పుచ్చుకొనే ప్రాతిపదికపైన జరిపే వర్తక వ్యాపారాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా నడుపబడేది సోవియట్ ఆర్థిక విధానం పెట్టుబడిదారీ దేశాల్లో ఇటువంటి ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానం నిషిద్ధం కనుక సమాన ప్రాతిపదికపై చేసే విదేశ వర్తకాన్నే సోవియట్ ప్రజలు విశ్వసిస్తారు

భారతదేశానికి సహాయం యిచ్చి ఆ దేశప్రజల జీవన ప్రమాణాలను హెచ్చించడంవలన సోవియట్ దేశానికి ఏర్పడే పోటీ యేమీలేదు భారతదేశం ఆర్థికంగా తన కాళ్లమీద తాను నిలబడేటట్టు చేయడమే సోవియట్ లక్ష్యం సోవియట్ రష్యా ప్రయోజనాలకు ఇది అనుగుణ్యమైన విధానం సోవియట్ విధానానికి ఇదే ప్రాతిపదిక"

కేరళలో కమ్యూనిస్టులపైనా అభిమానులపైనా దాడులు

లోక్‌సభలో గోపాలన్ వాయిదాతీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేరళలో ఎన్నికల అనంతరం తీవ్ర పరిస్థితి ఏర్పడిందనీ, అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను, ఆ పార్టీకి ఓటుచేసినవారిని హత్య చేయడం, వారి ఇళ్ళను తగులబెట్టడం కొనసాగుతున్నదని లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీ ఎకె గోపాలన్ నేడు వాయిదా తీర్మానం తెచ్చారు

దీనిపై శ్రీ గోపాలన్, హోంమంత్రి శ్రీ పంత్ కొంతసేపు ప్రసంగించిన తరువాత స్పీకరు వాయిదా తీర్మానాన్ని తోసివేస్తూ, వివిధ పక్షాల నాయకులను పిలిపించి, ఇలాంటి సంఘటనలు జరుగకుండా వుండేందుకు ఏమి చేయాలో చర్చించవలసిందిగా హోంమంత్రిని కోరారు

శ్రీ గోపాలన్ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అనుమతి కోరుతూ ఇలా అన్నారు

"ఎన్నికల తరువాత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపైన, వారికి ఓటు చేసిన వారిపైన విపరీతంగా దాడులు సాగుతున్నవి వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు

"నేను కేరళలో ఈ సంఘటనలు జరుగుతున్న ప్రాంతాలలో పర్యటన చేసివచ్చాను నేనక్కడ సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొనే ఈ వాయిదా తీర్మానం తెస్తున్నాను ఫిబ్రవరి 1 వ తేదీన (పోలింగు రోజు) ఓటు హక్కును వినియోగించుకొంటే నీకు విపత్తుయాడినట్లే అని జనవరి 31 వ తేదీన ఒక హరిజన కార్యకర్తకు హెచ్చరిక చేశారు ఆ తరువాత ఆతణ్ణి బాడిచంపారు"

హోంమంత్రి శ్రీ పంత్ లేచి ఇలా సమాధాన మిచ్చారు

"రాష్ట్రపతి కేరళలో పరిపాలనను స్వాధీనం చేసుకొన్నప్పటినుండి అక్కడ పూర్తిగా శాంతిపోయి నా ఇంచుమించు మామూలు పరిస్థితులు ఏర్పడ్డాయి ఇంతకు ముందుకన్న పరిస్థితులు చాలా మెరుగయ్యాయి నూటికి 90 మంది ఎన్నికల్లో హాజరైనారనే విషయమే ఇందుకు రుజువు

"కేరళలో శాంతిభద్రతలు కాపాడడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ పలుకుబడిని వినియోగించేలా చూడాలని శ్రీ గోపాలన్ చేసిన సూచనను రాష్ట్రగవర్నరుకు అందజేస్తాను

"శ్రీ గోపాలన్ చేస్తున్న ఆరోపణలను కూడ కేరళ గవర్నరుకు పంపిస్తాను వారి వారి రాజకీయాలేమయినప్పటికీ, ప్రజలందరి ప్రాణాలను, ఆస్తులను నిష్పక్షపాతంగా రక్షించడానికి ఆయన కృషి చేస్తున్నారు"

కలకత్తాలోకృశ్చేవ్

కలకత్తా, ఫిబ్రవరి 15

సోవియట్ ప్రధాని నికితాకృశ్చేవ్ భిలాయ్‌నుండి ఈవేళ సాయంత్రం కలకత్తాకు చేరుకొన్నారు

విమానాశ్రయంలో కృశ్చేవ్‌ను పశ్చిమబెంగాల్ గవర్నరుకుమారిపద్మజ నాయుడు, ముఖ్యమంత్రి డాక్టర్ బిసి రాయి కలుసుకొని స్వాగతమిచ్చారు

ఈ రాత్రికి కృశ్చేవ్ కలకత్తాలోనే వుండి రేపు మధ్యాహ్నం రంగూన్‌కు బయలుదేరి వెళ్తారు

చైనాకు భారత ప్రభుత్వపత్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ప్రధాని నెహ్రూ చౌ-ఎన్-లైకి పంపించిన లేఖతోపాటు భారత ప్రభుత్వం ఫిబ్రవరి 12 న చైనా ప్రభుత్వాన్ని కందజేసిన పత్రాన్ని నేడు లోక్‌సభలో పార్లమెంటు సభ్యులకందజేయబడింది

భారత-చైనా సరిహద్దునగల వివిధ ప్రదేశాలు ఎక్కడెక్కడవున్నవనే విషయంలోగల వివాదాలనూ, అవసరమని తోస్తే సరిహద్దులో ఉభయుల అంగీకారంపై స్వల్పమైన మార్పులు చేసే విషయమూ చైనాతో తాము చర్చించడానికి సిద్ధంగా వున్నామని భారత ప్రభుత్వం పై పత్రంలో వ్యక్తం చేసింది

అంతేగాని, మొత్తం, భారత-చైనా సరిహద్దు సమస్యపై ఒక ఒడంబడిక చేసుకోవాలనే ప్రాతిపదిక తరుకు అంగీకారయోగ్యం కాదని, అది సమరస పరిష్కారానికి దోహదియదని భారత ప్రభుత్వం స్పష్టంచేసింది "సంప్రతింపులకు అలాంటి ప్రాతిపదికను అంగీకరించడమంటే, గతచరిత్రను, అనూచానంగావస్తున్న ఆచారసంప్రదాయాలనూ, అంతర్జాతీయఒడంబడికలను విస్మరించడమే అవుతుంది కాబట్టి దీనికి భారత ప్రభుత్వం అంగీకరింపజాలదు" అని పేర్కొన్నారు

ప్రస్తుత ఉద్రిక్తతను సడలించడానికీ, పరిస్థితులుయింకా అధ్వాన్నంకాకుండా అరికట్టడానికీ ఒకతాత్కాలిక ఒడంబడిక జరగవలసిన అవశ్యకతనుకూడ భారత ప్రభుత్వం నొక్కిచెప్పింది

"ఉభయ ప్రభుత్వాలు, తమ మధ్య ఏర్పడిన అపోహలను తొలగించుకొని, సాంప్రదాయకంగా వస్తున్న పరస్పర స్నేహ సౌహార్దాలను దృఢతరమయిన పునాదులపై తిరిగి నెలకొల్పడానికై ఏమాత్రమూ శక్తివంచనలేకుండా కృషి చేయడం అవసరం ఇది ఉభయదేశాలకూ, ప్రభుత్వాలకూ మంచిది ప్రపంచశాంతికి అవసరం" అని భారత ప్రభుత్వం చెప్పింది

సరిహద్దునగల వివిధ ప్రాంతాల విషయంలో భారతప్రభుత్వ వాదనను బలపరిచే అంశాలను భారత ప్రభుత్వం ఈ పత్రంలో పేర్కొన్నది భారత ప్రభుత్వం హ్యూపుల్లో చూపిన సరిహద్దురేఖ హిమాలయాల్లో నదులు ప్రవహించే ప్రధాన మయిన లోయవెంటగా వెడుతున్నదనే విషయానికి చైనా ప్రభుత్వం ఏమాత్రము ప్రాధాన్యం ఇవ్వడం లేదని కూడా భారత ప్రభుత్వం విమర్శించింది

ఈ పత్రం 14 పేజీలున్నది

పత్రంలో ఇంకా ఈ విషయాలున్నాయి

"చైనా-భారత సరిహద్దులో అనేక పర్వతశ్రేణులున్నాయి ఇందులో నదీ ఉత్పత్తి స్థానంగల పర్వత శ్రేణులే సంప్రదాయసిద్ధంగా ఉభయదేశాల మధ్య సరిహద్దు అవుతుంది ఎందుకంటే ఏ పక్కవారు ఆ పక్కనగల నదుల